# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 08, జనవరి 2026 16 పేజీలు




# ఖమ్మంలో కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్ ఎటాక్



-రైతు కన్నీళ్లకు బాధ్యత ఎవరిది?
-గ్యారెంటీ కార్డు ఎక్కడ పెట్టాలి భట్టి గారూ..?
-రెండేళ్లలో హామీలు గల్లంతే! : కేటీఆర్
-ముగ్గురు మంత్రులున్నా యూరియా లేదు..
-రైతుల అరిగోసే కాంగ్రెస్ పాలన
-30 శాతం కమీషన్ ప్రభుత్వంగా మారిన కాంగ్రెస్
-బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లు.. కాంగ్రెస్ గెలుపు రీ కౌంటింగ్ మాయే!
-కేసీఆర్ అప్పులు పెట్టుబడులు.. కాంగ్రెస్ అప్పులు దోపిడీ!" - కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
తెలంగాణను ఢిల్లీకి కప్పం.. పదవుల కోసం మోకాళ్లపై రాజకీయాలు!
-దీపావళులు రెండు.. బాంబులు లేవు..
-కాంగ్రెస్ హామీలకు కాలం చెల్లింది!
కేసీఆర్ దోచుకోలేదు.. భావితరాల కోసం ఖర్చు పెట్టారు!
- బీఆర్ఎస్ వాదజనం అనుకుంటే ఏది ఆగదు..
-ఖమ్మంలో కాంగ్రెస్ ఓటమికి రంగం సిద్ధం!"

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ సభ రాజకీయ వేడి రేపింది. నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

సర్పంచుల విజయం అపూర్వం

అపూర్వ విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. స్వల్ప తేడాతో ఓడిన వారిపట్ల కూడా సంఘీభావం ప్రకటించారు. కాంగ్రెస్ తొండి చర్యల వల్ల, రీకౌంటింగ్ పేరుతో బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడగొట్టారని ఆరోపించారు.

2వ పేజీలో...

## కేటీఆర్ ర్యాలీలో జగన్ ఫొటోలు..

ఖమ్మంలో రాజకీయ చర్చకు దారి!
టీఆర్ఎస్ వేదికపై వైసీపీ జెండాలు..
రెండు రాష్ట్రాల స్నేహానికి సంకేతమా?'జగన్‌కు జై - కేటీఆర్‌కు జై' నినాదాలు..
కూసుమంచి ర్యాలీలో అనూహ్య దృశ్యాలు

ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త : తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి,



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో భాగంగా బుధవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకులు గూడెంలో నిర్వహించిన ర్యాలీ

2వ పేజీలో...

## జలకాలుష్యం పై ఇరిగేషన్ ఉక్కుపాదం

ఉన్నత విచారణకు ఉపక్రమించిన ఇంజనీర్లు

అంకమ్మచెర్వు శుద్ధే ప్రధాన ధ్యేయం

ఆందోళనకర స్థితిలో ఫిషరీస్ సొసైటీ

అశ్వారావుపేట/ప్రభాతవార్త

అంకమ్మచెర్వు సాగునీటి జల కాలుష్యంమీద ఎట్టకేలకు నీటిపారుదల స్పందించింది. ప్రభాతవార్త అందిస్తున్న ఆసక్తికర కథనాల క్రమంలో బుధవారం అనూహ్య మలుపులు చోటుచేసుకున్నాయి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణ ఆదేశాలమేరకు యంత్రాంగం ఈ వ్యవహారంమీద లోతైన విచారణ చేపట్టింది. చెరువు పరిసరాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసింది. కొన్ని చేపల చెర్వులు విడుదల చేసే విషపూరిత జలాలు అంకమ్మచెర్వులోకి చేరుతున్నాయనేది

2వ పేజీలో...

## పట్టు జారుతోన్న బీఆర్ఎస్

కాంగ్రెస్ గూటికి కార్పొరేటర్ల వలస
మంత్రి చుట్టూ గుంపు కట్టిన కార్పొరేటర్లు..
అధికారానికి దగ్గరవుతున్నారా?
రెండు రోజుల్లో ఎనిమిది మంది మార్పు..
బీ.ఆర్.ఎస్ లో ఆత్మవిమర్శ ఎక్కడ?
సీఎం నివాసమే వేదిక.. చేరికలతో కాంగ్రెస్ కు ఊపు
అభివృద్ధి పేరుతో రాజకీయ పునర్వ్యవస్థీకరణ?
ఖమ్మంలో కొత్త సమీకరణలు

ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త :



2వ పేజీలో...



2వ పేజీలో...

అట్టహాసంగా ప్రారంభమైన

## కబడ్డీ పోటీలు

గెలుపు, ఓటమి సహజం, క్రీడా స్ఫూర్తే ముఖ్యం
మంత్రి వాకిటి శ్రీహరి
క్రమశిక్షణ,సాధనతోనే విజయం
మంత్రి సీతక్క

పినపాక,ప్రభాతవార్త,జనవరి 07

పాఠశాలల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో 69వ జాతీయస్థాయి అండర్ 17 బాలుర


నిర్యాణము

ది.25-12-2025 గురువారం రోజున మా తండ్రిగారైన కీ॥ శే॥ యడమకంటి రోషిరెడ్డి గారు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము

పెద్దకర్మ ది.08-01-2026 గురువారం

భద్రాద్రి కొత్తగూడెం జి॥ బూర్గంపహాడ్ మం, నాగినిప్రోలు రెడ్డిపాలెంలోని మా వ్యవసాయ క్షేత్రం నందు జరుపబడును. కావున తెలియపర్చడమైనది.

సెల్ : 8367232424, 9308454545, 9177804999

ఇట్లు : కుమారులు
యడమకంటి సుధాకర్‌రెడ్డి,
దుర్గాప్రసాద్‌రెడ్డి
మరియు కుటుంబ సభ్యులు



ఇష్ట బంతి
మ॥ 12 గంటలకు

# ఖమ్మంలో కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్ ఎటాక్

(మొదటి పేజీ తరువాయి..)

### ఖమ్మంలో కాంగ్రెస్ ఓటమికి రంగం సిద్ధం

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం కనిపిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ నామమాత్రంగా సర్పంచ్‌లు గెలిస్తే, ఈసారి బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లను గెలుచుకుందని స్పష్టం చేశారు.

### యూరియా కోసం రైతుల అరిగోస

ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాలో యూరియా బస్తాలు దొరకడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. యాప్‌లో ఉందంటూ షాపుల్లో లేదని చెబుతున్నారని, యూరియా కార్డు పేరుతో కొత్త నాటకం ఆడుతున్నారని విమర్శించారు. ఈ దౌర్భాగ్య ప్రభుత్వంతో రైతుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు.

### 30 శాతం కమిషన్ ప్రభుత్వం

ఏ పని అయినా 30 శాతం కమిషన్ అడుగుతున్న పరిస్థితి నెలకొందని కేటీఆర్ ఆరోపించారు. భూమి సమస్యలకూ, రెవెన్యూ పనులకూ కమిషన్ దందా నడుస్తోందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ కమిషన్ రాజకీయాల్లో మునిగిపోయారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### గ్యారెంటీ కార్డు ఎక్కడ పెట్టాలి?

గ్యారెంటీ కార్డును భద్రంగా పెట్టుకోమన్న భట్టి విక్రమార్క ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రెండేళ్లలో కాంగ్రెస్ హామీలు ఎక్కడికి పోయాయన్నారు. రెండు దీపావళులు గడిచినా హామీల బాంబులు పేలలేదని ఎద్దేవా చేశారు.

### సీఎంకు వ్యవసాయంపై అవగాహన లేదు

ప్రస్తుత ముఖ్యమంత్రికి వ్యవసాయం, నదీ జలాలు, బేసిన్లపై కనీస అవగాహన లేదని కేటీఆర్ అన్నారు. బాక్రానంగల్ ప్రాజెక్ట్ తెలంగాణలో ఉందని చెప్పడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు.

### అప్పులపై నిజాలు

ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణకు రూ.72 వేల కోట్ల అప్పు వచ్చిందని గుర్తుచేశారు. కేసీఆర్ పాలన ముగిసే నాటికి మొత్తం అప్పు రూ.3.50 లక్షల కోట్లు మాత్రమేనని, అందులో సమైక్య అప్పు కూడా ఉందన్నారు. 9 ఏళ్లలో కేసీఆర్ చేసిన అప్పు రూ.2.80 లక్షల కోట్లు మాత్రమేనని, అవన్నీ రైతులు, భవిష్యత్ తరాల కోసం పెట్టిన పెట్టుబడులేనన్నారు.

### కేసీఆర్ దోచుకోలేదు

కేసీఆర్ కాంగ్రెస్ నేతల మాదిరిగా దోచుకోలేదని, తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేశారని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణను దోచుకొని ఢిల్లీకి కప్పం కడుతున్నది కాంగ్రెస్ నేతలేనన్నారు.

### ఢిల్లీకి కప్పం రాజకీయాలు

రాహుల్ గాంధీకి కప్పం కట్టకపోతే పదవి ఊడుతుందనే భయంతో నెల నెలా ఢిల్లీకి కప్పం కడుతున్నారని ఆరోపించారు. అదాని, అంబానీ, మోడీ కాళ్ల మీద పడుతూ ఈడీ కేసుల మాఫీ కోసం తిరుగుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### జనం అనుకుంటే ఏది ఆగదు

మా కార్పొరేటర్లు పోయినా పార్టీకి నష్టం లేదని, జనం అనుకుంటే ఏదైనా జరుగుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. 2014లో ఓడిపోయిన తుమ్మల నాగేశ్వరరావుకు కేసీఆర్ మిత్రుడిగా భావించి మంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు. జిల్లాలో నిజమైన అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే జరిగిందన్నారు.

### ఇప్పుడే ఎన్నికలైతే 100 సీట్లు బీఆర్ఎస్‌వే : రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, ఇప్పుడే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తే బీఆర్ఎస్‌కు 100 సీట్లలో ఘన విజయం తథ్యమని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. 56 హామీలు, 432 వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఏడాది గడిచినా ప్రజలకు ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు మాటలకే పరిమితమయ్యాయని, కాంగ్రెస్ మోసపూరిత రాజకీయాలకు ఇది నిదర్శనమన్నారు. జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు శంకుస్థాపనలకే పరిమితమయ్యారని, అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమైందని స్పష్టం చేశారు. సీతారామ, భక్త రామదాసు ప్రాజెక్టుల ద్వారా ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారిందని, మున్నేరు ద్వారా గార్ల–బయ్యారం నీటిపారుదల పనులు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు. బీసీ బిడ్డకు రాజ్యసభ అవకాశం ఇచ్చిన నేత కేసీఆర్ అని పేర్కొన్న వద్దిరాజు, ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు కార్పొరేటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పార్టీని వీడిన కార్పొరేటర్ల చర్య క్షమించరానిదని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతానికి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ ఘన విజయాలు సాధించిందని, ఇది ప్రజల మనోభావాలకు నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ భూస్థాపితం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఖమ్మంలో కేటీఆర్ పర్యటనకు జనసముద్రం తరలివచ్చిందని, బీఆర్ఎస్ పట్ల ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ ఘన ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### ప్రముఖుల హాజరు

ఈ సభకు కేటీఆర్‌తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

# పట్టు జారుతోన్న బీ.ఆర్.ఎస్..

ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త :

ఖమ్మం రాజకీయాల్లో బీ.ఆర్.ఎస్ పార్టీకి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమర్థ నాయకత్వంపై నమ్మకం వ్యక్తం చేస్తూ బీ.ఆర్.ఎస్ కు చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ గూటికి చేరడం జిల్లాలో రాజకీయ చర్చకు దారి తీసింది. రెండు రోజుల వ్యవధిలోనే ఇంతమంది ప్రజాప్రతినిధులు పార్టీ మారడం బీ.ఆర్.ఎస్ లో అసంతృప్తికి నిదర్శనంగా మారింది. సోమవారం నాడు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, బుధవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ముగ్గురు కార్పొరేటర్లు అధికారికంగా కాంగ్రెస్ లో చేరారు. 33వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రం, 34వ డివిజన్ కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, 17వ డివిజన్ కార్పొరేటర్ ధనియాల రాధ సీఎం సమక్షంలో పార్టీ మారారు. మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో కార్పొరేటర్లు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం, చేరికలన్నీ ఒకే వేదికపై జరగడం రాజకీయంగా కీలకంగా మారింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మలతో పాటు కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్లను అభినందించారు. ఖమ్మం నగర అభివృద్ధి ఇక వేగం పెంచాలని, మంత్రి తుమ్మల అభివృద్ధి బాటలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలని సూచించారు. అయితే, అధికారానికి దగ్గరగా ఉండాలనే రాజకీయ వాస్తవం కార్పొరేటర్ల మార్పులకు కారణమా? లేక బీ.ఆర్.ఎస్ లో అంతర్గత అసంతృప్తే ఈ వలసలకు దారితీసిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ రాజకీయ పునర్వ్యవస్థీకరణలో ప్రజాప్రయోజనం ఎంత వరకు నిలుస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్లు విజ్ఞప్తి చేయగా, మంత్రి తుమ్మల నాయకత్వంలో ఖమ్మం నగరం మోడల్ సిటీగా అభివృద్ధి చెందాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. సీఎం స్పందనపై మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. మొత్తంగా చూస్తే, వరుస చేరికలతో కాంగ్రెస్ లో ఉత్సాహం పెరుగుతుండగా, బీ.ఆర్.ఎస్ లో మాత్రం నాయకత్వంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ రాజకీయ వలసలు ఖమ్మం రాజకీయాలను ఏ దిశగా మలుపుతిప్పుతాయో వేచి చూడాల్సిందే.

# అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు

కబడ్డీ పోటీలు మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, కంది చారిటబుల్ ట్రస్ట్, మోరిటెక్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకిటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు. ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. జాతీయ కమిటీ పోటీల సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించిఈస్ట్ ఆర్ వెస్ట్ – ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్–ఇ బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై"అంటూ నినాదాలు ఇచ్చారు. క్రీడా సంబరం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు. మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణ, సాధన కలిగి ఉండటం విజయం సాధించడానికి సాధ్యప డుతుందని అన్నారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీలను ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్న కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను, మోరిటెక్ పౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడా పోటీల నిర్వహణ కోసం ఆరు నెలల పాటు శ్రమించి, ఏర్పాట్ల నుంచి ఆతిథ్యం వరకు సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపు–ఓటములను సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన ఎడూళ్ళ బయ్యారంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం ఎంతో సంతోషకరమన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా జాతీయస్థాయి పోటీలను సైతం సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఇది మరచిపోలేని అనుభవంగా నిలుస్తుందని అన్నారు. ఈ పోటీలతో జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింతగా పెరుగుతుందని, క్రీడల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్డే, సర్పంచ్ చందర్రావు, కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తాసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సంకీర్, ఎంపీఓ వెంకటేశ్వర రావు, పాల్గొన్నారు.

# కేటీఆర్ ర్యాలీలో జగన్ ఫొటోలు

(మొదటి పేజీ తరువాయి..)



రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ర్యాలీలో అనూహ్యంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫొటోలు, వైసీపీ జెండాలు దర్శనమివ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. వైసీపీకి చెందిన కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని 'జగన్‌కు జై', 'కేటీఆర్‌కు జై' అంటూ నినాదాలు చేయడం స్థానికంగా రాజకీయ చర్చలకు దారి తీసింది. ఈ దృశ్యాలు రెండు పార్టీల మధ్య ఉన్న స్నేహబంధాన్ని మరోసారి గుర్తు చేస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్–జగన్ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిన విషయం తెలిసిందే. రాజకీయ అంశాలకే కాకుండా ఎన్నికల వేళల్లో పరస్పర మద్దతు ఉన్నట్టు అప్పట్లో ప్రచారం సాగింది. అదేవిధంగా గతంలో జగన్ జన్మదినోత్సవం సందర్భంగా తెలంగాణలో కేసీఆర్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం కూడా ఈ రెండు పార్టీల మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనంగా రాజ కీయ వర్గాలు పేర్కొంటు న్నాయి. తాజాగా ఖమ్మంలో చోటుచేసుకున్న పరిణామం ఈ స్నేహబంధంపై మరోసారి చర్చను తెరపైకి తెచ్చింది.

# జలకాలుష్యం పై ఇరిగేషన్ ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి..)

నిజమని తేలిపోయిన దశలో దీన్ని ఎలా నిలువరించాలనే కోణంలో ఇంజనీర్లు కసరత్తు మొదలెట్టారు. అనేక పరిష్కారమార్గాలను ప్రతిపాదించారు. ఇందులో ప్రధానమైంది., పాండ్స్ వద్ద నీటిశుద్ధి యూనిట్లు ఏర్పాటు చేయడం. తద్వారా ఆ పాండ్స్ నుంచి వ్యర్థాలను బయటికి వదిలేప్పుడే ట్రీట్‌చేస్తే ఇక అవి ఎందులో కలిసినా కాలుష్యకారకం కాదనేది ఇరిగేషన్ ఇంజనీర్ల ఉద్దేశ్యం. దీనికోసమే సంబంధిత ఫిష్‌పాండ్ ఓనర్లకు ఇప్పటికే నోటీస్‌లు ఇచ్చినట్లు ఓ అధికారి ప్రభాతవార్తకు చెప్పిన విషయాన్ని వెల్లడించాం. ఐతే నోటీస్ ఇచ్చి ఎంతకాలమైంది., దాన్ని వారు గౌరవించి నీటిశుద్ధి ప్రక్రియ మొదలెట్టారా లేదా ? లేకపోతే ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారు ? అసలు వారికి ఇరిగేషన్ అంటే లెక్కఉందా లేకపోతే వీళ్ళేంచేస్తారనే ధీమాతో ఉన్నారా ? ఒకవేళ ఇలా అహంకారంతో ఉంటే ఇరిగేషన్ వారి తదుపరి చర్యలు ఏమిటి ? అనే అంశాలను ఈశాఖ చర్చిస్తున్నది. ఇందులో భాగంగానే ఫిషరీస్ శాఖకి కూడా లేఖలు రాశారు. అసలిక్కడి పాండ్స్‌కి అనుమతులున్నాయా లేదా స్పష్టం చేయాలని అందులో కోరారు. మరి ఈ లేఖలు ఎప్పుడు రాశారో., అసలా మత్స్య శాఖ స్పందిస్తుందో లేదో కూడా తెలియని సంకట పరిస్థితి ఉన్నది. కాగా బుధవారం నాటి విచారణ సందర్భంగా మరో సమస్య చుట్టుముట్టింది. అంకమ్మచెర్వులో ఇదే మత్స్యశాఖ సొసైటీ ద్వారా చేపల పెంపకం చేపడుతుంది. ఇది సర్వసాధారణం పైగా అందరికీ తెలిసిందే. ఐతే ఈ చేప పిల్లల ఎదుగుదల పూర్తిగా మందగించినట్లు సంబంధిత నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. అంకమ్మచెర్వు కి పడమట పైభాగానుంచి విడుదయ్యే ఫిష్‌పాండ్స్ వ్యర్థాలు ఇందులో కలవడం వల్లనే ఇలాంటి అనర్థాలు ఎదురవుతున్నాయనే అనుమానాలను వారు వ్యక్తం చేస్తూ వాపోయారు. తక్షణం దీనిపై శాస్త్రీయ అధ్యయనానికి ఏర్పాట్లు చేయాలని వారంతా ఇరిగేషన్ వారికి విజ్ఞప్తి చేశారు. దీంతో కథ కొత్తమలుపులు తిరిగింది. ఇప్పటిదాకా అసలీ అంశంమీద ఫిర్యాదులే లేవని తడిగుడ్డ వేసుకుని పడుకున్న ఇరిగేషన్ కి ఇప్పుడు చిక్కులు వచ్చిపడ్డాయి. ప్రభుత్వం ద్వారా అంకమ్మచెర్వులో చేపలను పెంచుతున్న వారు బయటికి వచ్చారు. అందువల్ల శాస్త్రీయ అధ్యయనం చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. మరి ఇదంతా ఎప్పుడు మొదలెడతారో., అసలు మొదలెడతారో లేదో కూడా చూడాలి.

# మోసం చేసిన వ్యక్తికి జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, జనవరి 7 ప్రభాతవార్త:*

మోసం చేసిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ బుధవారం తీర్పు చెప్పారు కేసు వివరాలు ఇలా... పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన గద్దల కాంతమ్మ 2009 లో తన భర్త రిటైర్ అయిన డబ్బులతో పొలం కొందామని సంప్రదిస్తుండగా పున్నమ్మ స్కూల్లో పనిచేస్తున్న ఆంగోతు రంగా పెద్దమ్మ గుడి దగ్గర పొలం ఉందని చెప్పి కేశవపురం వద్దకు తీసుకెళ్లి పట్టేదారు మల శెట్టి రాంబాబు సంప్రదించి పొలం కొనుగోలు చేశారు. సర్వే నెంబరు 62/64/2లో ఎకరం ఎకరానికి రు. 3,80,000 చొప్పున ఒక ఎకరం 6 గుంటల భూమిని ఆంగోతి రంగా చేతుల మీదుగా పట్టేధారైనా మలిశెట్టి రాంబాబుకు రూ. 4,44125 ఇవ్వడం జరిగింది. కేశవాపురం జగన్నాథపురం మధ్యలో ఈ యొక్క సర్వే నెంబర్లు భూమి విక్రయ అగ్రిమెంట్ ఆంగోత్ రంగా మల శెట్టి రాంబాబు గారీ వద్ద వ్రాయించు కున్నారు. నాకు 26. 6. 2009 సాయంత్రం ఇచ్చినారు విక్రయగ్రిమెంటు పరిశీలించగా ఆంగోత్ రంగా పేరు మీద వ్రాసి ఉన్నది వెంటనే ఆంగోత్ రంగానీ అడిగితే తర్వాత రోజు గద్ద కాంతమ్మ అయోధ్య పేర పుట్టా రమేష్ ఆంగోత్ ్నరగ సమక్షంలో విక్రయ అగ్రిమెంట్ వ్రాశారు. అలాగే పట్టేదారు మలిశెట్టి రాంబాబు గద్ద కాంతమ్మ పేరు అగ్రిమెంటు వ్రాశారు. కొద్ది రోజుల తర్వాత పొలాన్ని కౌలుకు అడిగినాడు కౌలు సంవత్సరానికి ఎకరాకు 12 బస్తాలు చొప్పున 2009 నుండి 2012 వరకు రంగా తనకు ధాన్యం ఇచ్చారు. 2013లో తాను మాకు మేము గా పొలం చేసుకొని, అట్టి పొలంలో గేదెల ఫారం పెట్టుకుంటామని ఆంగోత్ కృష్ణకు తెలిపినది. వెంటనే ఆ్నగోత్ కృష్ణ తన తమ్ములగు ఆంగోతు శ్రీను, ఆంగోత్ నరసింహులు ఇంకా కొంతమంది పొలము మాది అని తిరగబడుతున్నారు. కేశపురంలో పెద్దమనుషుల పంచాయతీకి నాలుగు సార్లు పిలువగా ఒక్కసారి కూడా రాలేదు. వేరే వాళ్ళ ద్వారా మూడు లక్షలు ఇస్తే తప్పుకుంటామని, 1/70 యాక్ట్ నీవు కేసు పెట్టి ఏం చేయలేవు అని ముగ్గురు అన్నదమ్ములు బెదిరిస్తున్నారు. కావున తాను నా యొక్క భూమి నాకు ఇప్పించమని పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఏఎస్ఐ జె .వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా అప్పటి ఎస్సై కె.అంజయ్య , ఎస్సై బి. సత్యనారాయణ లు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షుల విచారణ అనంతరం అట్టి కేసు అట్టి నేరం ముగ్గురిపై రుజువు కాలేదని అప్పటి మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పి. దేవి మానస 2019 డిసెంబర్ 19 న తీర్పునిచ్చారు. హట్టి తీర్పుపై గద్ద కాంతమ్మ ప్రైవేట్ అప్పిలు ఆంగోత్ కృష్ణ పై జిల్లా కోర్టులో వేసుకొనగా ఇరుపక్షాల వాదనల అనంతరం ఆంగోత్ కృష్ణపై ఆభియోగము రుజువు కాగా ఆంగోత్ కృష్ణకు నాలుగు సంవత్సరముల కఠిన కార గార శిక్ష, 3000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. గద్ద కాంతమ్మ తరఫున న్యాయవాది ఎమ్మెస్.ఆర్. రవిచంద్ర వాదించారు.

# నిషేధిత సిగరెట్లు అమ్ముతున్న వ్యక్తుల అరెస్ట్.

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత సిగిరెట్లను విక్రయిస్తున్న కె. సత్యనారాయణ ను అదుపులోకి తీసుకోని ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించి నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. నగర పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో అక్రమంగా అనుమతి లేని, నిషేధించిన సిగరెట్ల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారంతో స్థానిక పోలీసులతో కలసి సంయుక్తంగా కిరాణా షాపులో తనిఖీలు నిర్వహించారు. షాపు యజమాని అనుమతులు లేని నిషేధించబడిన, హానికరమైన నిషేధిత వివిధ బ్రాండ్ల సిగరెట్ల నిల్వలు షాపులో ఉన్నట్లు గుర్తించారు. సుమారు 84,700/ విలువ ఉంటుందని తెలిపారు.



స్వాధీనం చేసుకున్న వివరాలు:1) పారిస్ సిగరెట్ పెట్టెలు (22) 2) గరోమ్ సిగరెట్ పెట్టెలు (02)3) ఎస్సే గోల్డ్ స్పెషల్ సిగరెట్ పెట్టెలు (23)4) ఎస్సే లైట్ స్పెషల్ సిగరెట్ పెట్టెలు (06)5) అజరం బ్లాక్ సిగరెట్ పెట్టెలు (15)6) మోండ్ సూపర్‌స్లిమ్స్ సిగరెట్ పెట్టెలు (21) ఉన్నాయని తెలిపారు.

# కాల్వవోడ్డు మున్నేరు వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు అనుమతి: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

సంక్రాతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు వెళ్ళే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నేటి నుండి జనవరి 20 వరకు నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు తాత్కాలికంగా అనుమతిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మంలో కేవలం బైపాస్ బ్రిడ్జ్ మీద ఎక్కువ ట్రాఫిక్ వెళ్లడం వలన సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో కాలవొడ్డు మున్నేరు పాత బ్రిడ్జ పైన నుండి ఆటోలు, కార్లు కూడా అనుమతించడం జరుగుతుందని, కావున ప్రజలందరూ గమనించగలరని అన్నారు. కేబుల్ బ్రిడ్జ అప్రోచ్ రోడ్ కొరకు రెండు వైపులా తవ్వి ఉన్నందున ప్రజలు ఇరుకు మార్గంలో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలని సూచించారు.

# అక్రమ ఫైనాన్స్ చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న టాస్కోర్స్ పోలీసులు

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

అధిక వడ్డీలతో అక్రమ ఫైనాన్స్ చేస్తున్న వ్యక్తులను అదుపులో తీసుకొని ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీసులు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. చట్టవేరుద్దంగా అధిక వడ్డీతో గిరిగిరి ఫైనాన్స్ చేస్తున్నారనిదానవాయిగూడెంకు చెందిన బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు సారధి నగర్ కు చెందిన శివ కుమార్, బానోత్ దీపా కుమారి అనే వ్యక్తులను అదుపులో తీసుకొని అక్రమ ఫైనాన్స్‌కు సంబంధించిన ప్రంసరీ నోట్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నామని, స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు పరారీ వున్న వ్యక్తి పై అవసరమైన చర్యల కోసం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు తెలిపారు.

# కాలిన గాయాల పాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన పూనెం శ్రీనివాస్ (41) అనే వ్యక్తి కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు ఎన్ఆర్ఈజీఎస్ లో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పూనెం శ్రీనివాస్ ఆరోగ్యం సరిగా లేక నీరసంగా ఉంటూ ప్రమాదవశాత్తు ఈనెల 5వ తేదీ రాత్రి చలిమంటలో పడిపోగా అతనికి తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి దీంతో కుటుంబ సభ్యులు భద్రాచలంలో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అతన్ని చేర్పించారు అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు మృతుడు సోదరుడు నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి...

**శోకసంద్రంలో గ్రామ ప్రజలు...**

**తల్లాడ, జనవరి 7 (ప్రభాతవార్త )::** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన గొల్లమండల శ్రీనివాసరావు, ( సుబ్బు) (34), విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. వివరాల్లోకెళితే గొల్లగూడెం మంగాపురం మధ్యలో ఉన్నటువంటి కౌలు భూమి మూడు ఎకరాల సాగు నిమిత్తం, పంట పొలానికి వెళ్ళాడు పొలానికి నీరు పెట్టే సమయంలో, పొలంలో ఉన్న మోటర్ ఫీజ్ వేసే సంద౯ర్భంలో ప్రాణాలను విడిచాడు. మరణ వార్త తెలుసుకున్న గ్రామ ప్రజలు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుడికి భార్య, పాప బాబు, ఉన్నారు.



# తల్లాడలో సోషల్ ఆడిట్ గ్రామ సభ

**రూ. 6 కోట్లతో చేపట్టిన ఉపాధి హామీ పనులు**

**రూ. 52 వేలు పెనాల్టి, రూ. 51 వేయి రికవరీకు ఆదేశాలు**

*తల్లాడ, జనవరి 07, ప్రభాతవార్త*

2024-25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి తల్లాడ మండలంలో రూ. 6 కోట్లతో పనులు చేపట్టారు. దీనికి సంబంధించి గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో 16వ విడత సామాజిక తనిఖి గ్రామ సభ నిర్వహించగా సోషల్ ఆడిట్ సిబ్బంది గత వారం రోజుల నుండి తనిఖీ చేపట్టి బుధవారం తల్లాడ గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు రూ. 52 వేలు జరిమానాలు విధించగా, రూ. 51 వెయ్యి అధికారుల వేతనం నుండి రికవరీ చేయాలని ఆదేశించారు. కొంత మంది పంచాయితీ కార్యదర్శులు గ్రామసభకు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపిడి రామకృష్ణ, మండల స్పెషల్ ఆఫీసర్ శివ ప్రసాద్, ఎస్ఆర్‌పి చెన్నకేశవులు, క్వాలిటి కంట్రోల్ అధికారి వీరయ్య, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, ఏపిఓ కోటయ్య, పవన్, శాస్త్రి, పీఆర్ ఏఈ కార్తీక్, తల్లాడ ఈఓ ఎన్‌యుఎంవి. కృష్ణారావుతో పాటు పలువురు కార్యదర్శులు, ఉపాధి హామీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# మృత్యువులోనూ వీడని బంధం

**ఎన్నో ఆశలు ఆకాంక్షలతో జీవితాన్ని కొనసాగిస్తున్న ఆ భార్యాభర్తలను మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో కబలించింది.**

*వైరా టౌన్ జనవరి 7 (ప్రభాతవార్త)*

వారు ఇరువురు భార్య భర్తలు...ఎన్నో ఆశలు ఆకాంక్షలతో జీవితాన్ని కొనసాగిస్తున్న ఆ భార్యాభర్తలను మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో కబలించింది. ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగం సాధించిన భార్యను, చిరు వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న భర్తను మృత్యువు వెంటాడింది. మృత్యువులోనూ భార్య భర్తల బంధం వీడ లేదు. తల్లిదండ్రుల దుర్మరణం తో చిన్నారులు అనాధలుగా మారారు. వైరా మండలంలోని సోమవారం గ్రామ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న వడ్డాది రాము, వెంకటరత్నం దంపతులు దుర్మరణం చెందారు. వడ్డాది రాము గ్రామాల్లో తిరుగుతూ పరుపులు వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఆయన





సతీమణి వెంకటరత్నం ఇటీవలనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలి ఉద్యోగం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలో ఉద్యోగం చేస్తున్నారు. అయితే ఎప్పటిలాగానే భర్త రాము వ్యాపారం ముగించుకొని సతీమణి వెంకట రత్నాన్ని తన ట్రాలీ ఆటో క్యాబిన్లో కూర్చోబెట్టుకొని జగ్గయ్యపేట నుంచి వైరాకు బయలుదేరాడు. అయితే మండలంలోని సోమవారం గ్రామ సమీపంలో వైరా నుంచి బోనకల్ వైపు వెళ్తున్న లారీ వేగంగా దూసుకు వచ్చి ట్రాలీ ఆటోను ఢీ కొట్టింది. భార్య వెంకటరత్నం అక్కడికక్కడే మృతి చెందారు. భర్త రాముకు తీవ్ర గాయాలవడంతో.. సమాచారం తెలుసుకున్న వైరా ఎస్సై పుష్పాల రామారావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని 108 ద్వారా గాయాల పాలైన రామును ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన కూడా మృతి చెందారు.. వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లిదండ్రులు మరణంతో పిల్లలు అనాధలుగా మారారు. భార్యాభర్తల దుర్మరణంతో వైరాలోని టీచర్స్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రాము వెంకటరత్నం దంపతుల భౌతికఖాయానికి పలు రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, పర్సా రవి తదితరులు దంపతులు భౌతిక ఖాయాలను సందర్శించి ఘన నివాళులర్పించారు.

# నాటు సారా విక్రయిస్తున్న నలుగురిపై బైండోవర్ కేసు

*జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 7:*

నాటు సారా విక్రయిస్తున్న మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ ప్రకాష్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన బోడ నీల, ధరావత్ జామ, అన్నారుపాడు గ్రామానికి చెందిన నునావత్ పార్వతి, కొమ్ముగూడెం గ్రామానికి చెందిన అజ్మీర గిల్లి అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్న నేపథ్యంలో వీరిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ ఎస్సై రమేష్ ఆదేశాలు మేరకు తహశీల్దార్ శ్రీనివాసరావు ఎదుట నిందితులను బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# సర్పంచులకు సన్మానం

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త :** ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ లు సన్మానించారు మండల పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన మండల పరిధిలోని 37 మంది సర్పంచులను బుధవారం శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ లు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని ప్రజలు తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరారెడ్డి



ఏపీఓ సుకన్య పలువురు మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నియమాలు పాటించండి... ప్రమాదాలను అరికట్టండి

**- వాహనదారులకు దుమ్ముగూడెం పోలీసుల సూచన**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నియమాలను పాటించి తద్వారా ప్రమాదాలను అరికట్టాలని దుమ్ముగూడెం పోలీసులు వాహనదారులకు సూచించారు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026జనవరి ఒకటి నుండి 31వ తేదీ వరకు జరపనున్న నేపథ్యంలో బుధవారం సీఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద పలు



వాహనదారులకు ఎస్సై గణేష్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పలువురు ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లు వ్యాన్ డ్రైవర్లు ట్రాక్టర్ డ్రైవర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వారికి తెలిపారు మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని అతి వేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని తద్వారా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడి కుటుంబ సభ్యులు అనాధలుగా మిగులుతారని వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం అన్నింటికంటే విలువైనది

**- సంగం వెంకట పుల్లయ్య**



**భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో, కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులు మరియు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ప్రాణ నష్టం సంభవించడానికి అతివేగం, నిరక్ష్య ధోరణి మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడమే ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించాలనీ, మద్యం సేవించి వాహనం నడపకూడదనీ సూచించారు. రోడ్డు భద్రత అనేది ఒక్క వ్యక్తి బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని పాటించాల్సిన సామూహిక కర్తవ్యమని తెలిపారు."వేగం కంటే ప్రాణం విలువైనది" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుండెల్లో నిలుపుకొని, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొనగా, దరఖాస్తుదారులు మరియు ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన పొందారు.



# సీఎం కప్‌లో పాల్గొనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి..

**- జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి**

**భద్రాచలం,టౌన్,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అందరికీ, సీఎం కప్ లో పాల్గొనాలనే క్రీడాకారులందరూ తప్పనిసరిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి తెలిపారు. 2ండ ఎడిషన్ రిజిస్ట్రేషన్స్ మొదలైనవి కావున మన జిల్లా



నుంచి అత్యధిక క్రీడాకారులు నమోదు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా మన జిల్లాకి ఎక్కువ పతకాలు తీసుకురావాలని సూచించారు. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరములకు పవర్ లిఫ్టింగ్ జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి 9966588688 నెంబర్ ను సంప్రదించగలరు.

# అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు

- గెలుపు ఓటమి సహజం, క్రీడా స్ఫూర్తే ముఖ్యం
- మంత్రి వాకిటి శ్రీహరి
- క్రమశిక్షణ,సాధనతోనే విజయం: మంత్రి సితక్క

**పినపాక,ప్రబాతవార్త,జనవరి 07:** పాఠశాలల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో



69వ జాతీయస్థాయి అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలు మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, కంది చారిటబుల్ ట్రస్ట్, మోరిటెక్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకిటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు. ఏడూళ్ల బయ్యారం



జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. జాతీయ కమిటీ పోటీల సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించిఈస్ట్ ఆర్ వెస్ట్ - ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్-ఇ బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై"అంటూ నినాదాలు ఇచ్చారు. క్రీడా సంభరం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు. కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ అన్నారు. గెలుపు, ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దేశ చరిత్రలో తొలిసారిగా మారుమూల గిరిజన ప్రాంతమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు. ఈ పోటీలతో ఇ బయ్యారం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని తెలిపారు. మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణ, సాధన కలిగి ఉండటం విజయం సాధించడానికి సాధ్యపడుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ౣ, క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్డే, సర్పంచ్ చందర్రావు, కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తాసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సంకీర్ , ఎంపీఓ వెంకటేశ్వర రావు, క్రీడా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా అధికారి

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త:** దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కళాశాల అధికారి వెంకటేశ్వరరావు బుధవారం సందర్శించి



పరిశీలించారు ఈ సందర్భంగా కళాశాలలోని రికార్డులను తనిఖీలు నిర్వహించారు అనంతరం కళాశాల సిబ్బందితో సమావేశమై విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఇంటర్ విద్యార్థులకు 48 రోజులపాటు స్లిప్ టెస్ట్ నిర్వహించాలని విద్యార్థులకు స్టడీ అవర్స్ ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు ఈ సందర్భంగా కళాశాలలోని ప్రయోగశాలను ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి పలువురు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారంలో ప్రజా గొంతుక... "వార్త" తెలుగు జాతీయ దినపత్రిక

## - పంచాయతీల్లో ఘనంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 7:**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ ప్రజల గొంతుకగా "వార్త" తెలుగు జాతీయ దినపత్రికకు ప్రత్యేకత ఉందని పలువురు ప్రజాప్రతినిధులు వ్యక్తం చేశారు. మండల పరిధిలోని అనంతారం, గాంధీనగర్, కాకర్ల, కరివారిగూడెం, పడమట నర్సాపురం, పాపకొల్లు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బుధవారం "వార్త" దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మారుమూల పల్లెల్లోని అన్ని వర్గాల ప్రజానీకానికి సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ, పరిష్కారానికి "వార్త" దినపత్రిక కథనాలు ఎంతగానో దోహదం చేస్తున్నాయని, ప్రజాదరణతో పత్రిక మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రజా ప్రతినిధులు ఆకాంక్షి ంచారు. దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పడమట నర్సాపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఆళ్ల ప్రవీణ్ కుమార్, అనంతారం గ్రామపంచాయతీ సర్పంచ్ కోర్సా రమేష్ దంపతులు, గాంధీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు మంగులాల్, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, కరివారిగూడెం సర్పంచ్ బోడా దుర్గా,భీమారావు దంపతులు, పాపకొల్లు సర్పంచ్ బాదావత్ రాంబాబు, ఉప సర్పంచ్ తోట రామారావు, గుండెపుడి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బాదావత్ నరేష్ పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మానసిక ఒత్తిడిని తగ్గించుకొని పరీక్షల్లో ఉత్తీర్ణులవ్వాలి

## - జడ్జి రాజేందర్
## - మాదకద్రవ్యాల సమాచారం తెలియజేయండి
## - సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి

**అన్నపురెడ్డిపల్లి,జనవరి 07,ప్రభాతవార్త:** మానవ శరీరంతో పాటు నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి.మనస్సుకు హాని కలిగించే మాదకద్రవ్యాల బారినపడోద్దని.విద్యార్థులకు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎం రాజేందర్ సూచించారు.అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలను జడ్జి రాజేందర్ బుధవారం సందర్శించారు.సందర్శణ కార్యక్రమంలో పోలీస్ శాఖ జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ పాల్గొన్నారు. గురుకులంలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాదకద్రవ్యాల వ్యసనాల వల్ల దాపరించే




ఆరోగ్యసమస్యలు,సమాజంలో కుటుంబాలు విచ్ఛిన్నతమయే పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన కల్పించి.హిందూ వివాహ చట్టం,ట్రాఫిక్ సేఫ్టీ,రూల్స్ అంశాలను వివరించారు. విద్యార్థుల్లో నెలకొనే మానసిక ఒత్తిడిని తగ్గించుకొని పరీక్షల్లో ఉత్తీర్ణులవ్వాలని ఆకాంక్షి ంచారు.మాదకద్రవ్యాల సమాచారంను పోలీస్ శాఖకు తెలియజేయాలని. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ కోరారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తంబాల బాలరాజు,వైస్ ప్రిన్సిపాల్ శంకర్,ఏఎస్ఐ ప్రసాద్, ఉపాధ్యాయులు బాలకృష్ణ, శ్రీనివాస్, తదితర ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్

**ఆళ్లపల్లి జనవరి 07 ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీ సమస్యలు పై పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి రామంజి గూడెం పంచాయతీలో ఉన్న సమస్యలను అభివృద్ధి పనులను తెలియజేసి మెమోరాండం ఇవ్వడం జరిగిందని సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం మణుగూరు పట్టణంలో తెలంగాణ రాష్ట్రం మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మరియు పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిశానని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి



రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో పంచాయతీలలో పాలకవర్గాలు లేక గ్రామపంచాయతీలు సమస్యలు సుడిగుండంలో పడటంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండటం వలన పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలను పరిశీలించాలని మెమోరాండం ఇవ్వడం జరిగిందని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించారని అన్నారు.

# ఉద్యోగుల పలు సమస్యలపై చర్చించిన రజాక్

**రుద్రంపూర్, జనవరి 7 ప్రభాతవార్త:**
స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ ను కలిసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. జే.వి.ఆర్ ఓసీలో ఉద్యోగుల పలు సమస్యలపై చర్చించారు. రజాక్ మాట్లాడుతూ ముఖ్యంగా మ్యాన్ పవర్ సర్దుబాటు , కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. అదేవిధంగా కిష్టారం ఓసి ప్రాంగణం లో శ్రీ దుర్గ భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల లో పాల్గొని సింగరేణి కార్మికులపై అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతి



కుమార్, నాగ ప్రకాష్, శ్రీధర్, మురళి, రషీద్, రఫీ, పొట్టి కిరణ్, సుదర్శన్, బాజీ, ఇక్బాల్, అస్గర్ ఖాన్, రాంబాబు, చెరుకు రాజు ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయుసి యూనియన్‌లో జాయిన్ అయిన పీవీకే 5 గని కార్మికులు

**రుద్రంపూర్, జనవరి 7 ప్రభాతవార్త:**
పీవీకే 5గనిలో ఐఎన్టీయుసి పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలోపీవీకే 5గని కార్మికులు ఐ ఎన్ టీ యు సి యూనియన్లోచేరడం జరిగినది. ఐ ఎన్ టీ యు సి యూనియన్ మీద నమ్మకం తో జాయిన్ అయిన కార్మికులకు యూనియన్ కండువాలు కప్పి యూనియన్ లకు స్వాగతించడం జరిగినది. యూనియన్ లో జాయిన్ అయిన వారు, శివ, నవీన్, యుగేందర్,బాలాజీ, కిషన్, సురేందర్ రెడ్డి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యు సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక



రాజేశ్వర్ రావు, మైన్స్ కమిటీ మెంబెర్ వి. సీతారాం, వై శంకర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లాల సాంబమూర్తి, సేఫ్టీ కమిటీ మెంబెట్ కొమ్ము సాంబయ్య, రామ్మోహన్ రావు, హుస్సేన్, అఖిల్, ఎన్. శంకర్, చిరంజీవి, హనియా, సంతానం తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**టేకులపల్లి జనవరి 7 ప్రభాతవార్త :**



టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదిక లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కళ్యాణ లక్షి ్మ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లి భారం కాకుండా తల్లిదండ్రులకు భరోసానిచ్చే గొప్ప పథకం కళ్యాణ లక్షి ్మ అని అన్నారు మండలంలోని 82 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్షి ్మ ద్వారా 82 లక్షల 9,500 చెక్కులను పంపిణీ చేశారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 15 మంది లబ్ధిదారులకు నాలుగు నెలల లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి తహసిల్దార్ వీరభద్రం కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ నూతనంగా గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాయన బాగున్నావా...!

## - వనమాను పలకరించిన కేటీఆర్

**కొత్తగూడెం, జనవరి 7 ప్రభాతవార్త:**



పెద్దాయన బాగున్నారా... ఆరోగ్యం ఎలా ఉంది అంటూ మాజీ మంత్రి వర్మ వెంకటేశ్వరరావును టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆప్యాయంగా పలకరించారు. మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా కూసుమంచి వద్ద మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవ లు భారీగా స్వాగతం పలికారు. ఆప్యాయంగా వనమా ని కేటీఆర్ బాగున్నారా పెద్దాయన అని పలకరించారు.

# 102 వాహనాల ఆకస్మిక తనిఖీ

## - రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ భాగీష్ మిశ్రా

**కొత్తగూడెం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోని పలు 102 వాహనాలను బుధవారం రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ భాగీష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనాలలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలను చేశారు. సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ గర్భిని స్త్రీలకు పరిరక్షణలో భాగస్వామ్యం పంచుకోవాలన్నారు. పేద మద్యతరగతి పరులు 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 102 జిల్లా కో ఆర్డినేటర్ లు సతీష్ కుమార్, మనోహర్ సిబ్బంది పాల్గొన్నారు. 102 పైలట్ లను ఆభినందించారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం.. అభాగ్యులకు ఆత్మీయ నేస్తం

- క్యాన్సర్ బాలుడికి అండగా నిలిచిన గానుగపాడు యూత్
- ఆరిపోయే దీపానికి చేతులు అడ్డుపెట్టిన గానుగపాడు ప్రజలు







ఆరేళ్ల పసివాడికి ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి సోకింది... రెక్కాడితేనే డొక్కాడని తల్లిదండ్రులు తమ శక్తినంత కూడగట్టి కొంతమేర చికిత్స చేయించగలిగారు... ఆ పసివాడి ప్రాణం కాపాడాలంటే 20 నుంచి 30 లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉంది... ఈ విషయం తెలుసుకున్న గానుగపాడు యువత గాలిలో రెపరెపలాడే ఆ పసివాడి ప్రాణానికి తమ రెండు చేతులు అడ్డుపెట్టారు... సుమారు రెండున్నర లక్షలు పోగుచేసి ఆ పసివాడి తండ్రికి అప్పజెప్పారు... ఒక మారుమూల పల్లెటూరిలో ఇంత మానవీయతను చాటుకునే యువత ఉండటం ఆ గ్రామస్తులు చేసుకున్న అదృష్టంగా చెప్పవచ్చు.... యూత్ అంటే చాలాచోట్ల కనిపించేది ఆటలు పాటలతో సరదాగా కాలం గడిపే వారి ఎక్కువ... కానీ అందుకు భిన్నంగా గానుగపాడు యూత్ సామాజిక బాధ్యతను తీసుకొని ఎవరు ఆపదలో ఉన్న ఆదుకోవడమే కర్తవ్యం గా పని చేస్తున్నారు.... ఆ యూత్ కి ఆ గ్రామ ప్రజలు కూడా బాసటగా నిలవడం వారి మానవీయతకు నిదర్శనం.... బాధిత మోక్షి త్ గౌరవ్ గాధ ఈ విధంగా ఉంది. ఈ పసివాడి ప్రాణాలు కాపాడడానికి ఇంకా అనేకమంది మనసున్న మారాజులు సహాయం చేయాల్సి ఉంది.... సహాయము చేయవలసిన మనసున్న మహారాజులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ అండ్ ఫోన్ పే నెంబర్:: 9177949759....

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

మండలంలోని క్యాన్సర్ మహమ్మారి చాప కింద నీరులా విస్తరిస్తూ వయసుతో సంబంధం లేకుండా పెద్దవారి నుండి చిన్న పిల్లల వరకు క్యాన్సర్ బారినపడి కొందరు ప్రాణాలు పోగొట్టుకోగా మరికొందరు లక్షల రూపాయలు పోసి ప్రాణాలు కాపాడుకుంటున్నారు . గానుగపాడు గ్రామంలో ఐదుగురికి పైగా క్యాన్సర్ రోగులు ఉన్నారు, అంటే మండలంలో ఇంకా ఎంతమంది ఉన్నారో తలుసుకుంటేనే భయమేస్తుంది . మండలం సంగతి ప్రక్కన పెడితే గానుగపాడు గ్రామానికి చెందిన ఉగ్గం రాజశేఖర్ సునీత దంపతులకు ఒక్కగానొక కొడుకు వయసు 6 సంవత్సరాలు ఈ బాలుడు ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి సోకింది. రాజశేఖర్ జీవనోపాధి కోసం హైదరాబాదులోనే ప్రైవేట్ ఫార్మ కంపెనీలో రోజువారి కూలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు . గత నెల బాబు నీరసంగా ఉండటంతో దగ్గర్లో ఉన్న వైద్యులు వద్దకు తీసుకెళ్లి వైద్యం చేసిన బాబు ఆరోగ్యం కుదుట పడకపోవడంతో హైదరాబాదులోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయగా బాబు కి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించిన వైద్యులు పిల్లల ఆస్పటల్ రెయిన్బో కి తరలించారు. వైద్యులు బాడీ ఫుల్ స్కాన్ చేయగా భయంకరమైన క్యాన్సర్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఆ క్యాన్సర్ అరుదైనదిగా, ఇండియా మొత్తంలో పదుల సంఖ్యలో మాత్రమే ఉంటాయి అలాంటి ఈ వ్యాధి పేరు లింపోమా అనే అతి భయంకరమైన క్యాన్సర్ అని చెప్పారు . వైద్యులు చెప్పిన ఆ పిడుగు లాంటి వార్తతో ఆ కుటుంబంలో అంధకారం అలుముకుంది తమ చిన్నారి బిడ్డను కాపాడుకోవడం ఎలాగో అర్థం కాక తమ శక్తినంత ధారపోసి , అందిన చోటల్లా అప్పులు చేసి దాదాపు పది లక్షలకు పైగా ఖర్చు పెట్టి సర్జరీ చేయించారు. సర్జరీతో వైద్యం అయిపోయినట్లు కాదు ఆ పసివాడి ప్రాణం కాపాడినట్లు కూడా కాదు. పసివాడు ప్రాణం నిలవాలంటే దాదాపు 13 కీమోలు ఇవ్వాలని వైద్యులు తెలిపారు. ఇందుకోసం సుమారు 20 నుంచి 30 లక్షల వరకు టచ్ అవుతుందని కూడా వైద్యులు ఆ పసివాడి తల్లిదండ్రులకు చెప్పారు. ఆర్థికంగా శక్తికి మించి ఖర్చు చేసిన ఆ దంపతులు దిక్కుతోచని స్థితిలో , పడ్డారు. ఖరీదైన వైద్యం కావడంతో రాజశేఖర్ తమ గ్రామంలో యువతను సంప్రదించి తమ బాబుని బ్రతికించాలని వేడుకున్నాడు. దీంతో మీకు అండగా గానుగపాడు యువత ఉంటుంది అంటూ గానుగపాడు గ్రామం వాట్సప్ గ్రూపులో మోక్షి త్ గౌరవ్ ఫొటోస్ తో కూడిన వైద్య ఖర్చులు గ్రూప్ లో పోస్ట్ చేయగా యువత మన గ్రామానికి చెందిన ఓ కుటుంబం ఆపదలో ఉన్నది ఎవరి శాతనైనంత వారు విరాళాలు అందించాలని కోరడంతో, వారం వ్యవధిలో సుమారు రెండు లక్షల 23 వేల రూపాయలు విరాళాలు సేకరించారు . గానుగపాడు యూత్ ని ఆదర్శంగా తీసుకున్న రాఘవపురం గ్రామ ప్రజలు మేము సైతం అంటూతమ వంతుగా బాబు వైద్య ఖర్చులకోసం విరాళాలు 50వేల రూపాయలుసేకరించి గానుగపాడు గ్రామంలోని మోక్షి త్ గౌరవ తండ్రి రాజశేఖర కి అందజేశారు. ఇంకా ఎవరైనా విరాళాలు ఇస్తే అవి కూడా బాబు వైద్య ఖర్చులకే పంపిస్తామన్నారు. ఈ సందర్భంగా రాఘవపురం గ్రామానికి చెందిన పలువురు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికితలలో ఒక చెయ్యి వేసి ఆదుకోవటం మంచిది అంటూ రాజశేఖర్ కి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈరోజు నీకు కావచ్చు రేపు మనకి కావచ్చు అందుకే గానుగపాడు యువతను ఆదర్శంగా తీసుకున్నాం ప్రతి ఒక్కరూ మానవత్వంతో పెద్ద మనసుతో ఆలోచించి ఈ పసివాడి ప్రాణం ని కాపాడాలి అని వారు విజ్ఞప్తి చేశారు .మన రాష్ట్రంలో ఎమ్మెల్యేలు ,ఎంపీలు ,మంత్రులు ,వ్యాపారులు స్వచ్ఛంద సేవ సంస్థలు ఎందరో ఉన్నారు ,అలాంటివారు స్పందించి మోక్షి త్ గౌరవ్ వైద్యానికి ఆర్థిక సాయం అందించి తమ బిడ్డ ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. గానుగ యువ గత ఐదు సంవత్సరాల నుండి కరోనా సమయంలో గ్రామంలో 40 నుంచి 50 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించి అండగా నిలిచారు. 2022న అదే గ్రామానికి చెందిన బరగడి మధు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై పడి మెదడులో రక్తం గడ్డ కట్టడంతో యువత ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 32 వేల రూపాయలు విరాళాలు సేకరించి అందజేశారు. అదేవిధంగా అదే సంవత్సరంలో హరిజనవాడకు చెందిన కాకాటి వీరయ్య ఆర్థిక సమస్యలతో బలవత్ మరణం చెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు. అదేవిధంగా 2023న అదే గ్రామానికి చెందిన చెవుల నరేష్ అనే వ్యక్తి కూడా బైక్ ప్రమాదంలో తలకి బలమైన గాయం కావడంతో కోమలకు వెళ్లడంతో వైద్య ఖర్చులు నిమిత్తం అప్పుడు కూడా యువతనే 72,000 విరాళాలు సేకరించి కుటుంబానికి అందజేశారు 20 25 చెవుల నాగరాజు అనే వ్యక్తిని ట్రాక్టర్ ఢీకొనీ మృతి చెందగా ఆ కుటుంబానికి 45 వేల రూపాయలు విరాళాలు సేకరించి అందజేశారు ఇలా 20 26న జనవరి మొదటి వారంలోనే క్యాన్సర్ రోగం వచ్చి మృత్యువుతో పోరాడుతున్న ఉగం మోక్షి త్ గౌరవ్ వైద్య ఖర్చులు గాను విరాళాలుగా సేకరించిన మొత్తం రెండు లక్షల 23 వేల రూపాయలు కుటుంబానికి అందజేసిన గానుగపాడు గ్రామం యువతని మనమందరం అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉంది మన గానుగపాడు యువతని ఆదర్శంగా తీసుకొని రాఘవాపురం గ్రామం కూడా 50000 రూపాయలు విరాళాలు సేకరించి రాజశేఖర్ కు అందజేసినారు వారిని అభినందించాల్సిందే ప్రస్తుతం యువత సెల్ఫోన్లో వాట్సఅప్ గ్రూపులో సమయాన్ని వృధా చేస్తూ చెడుపోతున్న ఈ రోజుల్లో వాట్సప్ గ్రూపు ద్వారా ఆపదలోఉన్నవారిని ఆదుకోవడానికి వాడుతున్న వాట్సాప్ డిజిటల్ సేవలను చూస్తుంటే అందరూ ఆశ్చర్యపోయేలా మన గ్రామం యువత ఆపదలో ఉన్నాము అన్నవారికి తమ వంతుగా ఆదుకోవడానికి ఎప్పుడు అందుబాటులో ఉంటామంటూ గానుగపాడు యువత ప్రభాతవార్తతో అన్నారు.

## ఈనెల 9న జిల్లా జట్టు ఎంపికలు

- జిల్లా అసోసియేషన్ సెక్రటరీ కె.మహిదర్

**పాల్వంచ టౌన్, జనవరి 7 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ ఉదయం 8 గంటలకు పాల్వంచలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్ నందు జిల్లా సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా అసోసియేషన్ సెక్రటరీ కె. మహిదర్ తెలిపారు. ఈ ఎంపికల్లో 8, 10, 12, 14, 20 సంవత్సరాల బాలబాలికలకు 60 మీటర్లు, 200 మీటర్లు, 300 మీటర్లు, లాంగ్ జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, షాట్‌పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 18వ తేదీన ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్ర సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ కు ఎంపిక చేస్తామని తెలిపారు. కావున క్రీడాకారులు అందరూ ఈ నెల 9వ తేదీ ఉదయం 8 గంటలకు సోషల్ వెల్ఫేర్ పీడీ మల్లేష్ కి రిపోర్ట్ చేయాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర 8328616737 నంబర్‌లో సంప్రదించాలని చెప్పారు.




## వందేళ్లైనా ప్రజాదరణ తగ్గని ఏకైక పార్టీ సిపిఐ

- ప్రజాఉద్యమాల్లో భారతగడ్డపై మరో వందేళ్లైనా అగ్రభాగానే ఉంటాం
- జనబలంతో కొత్తగూడెం కార్పొరేషన్ కైవసం చేసుకుంటాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

కొత్తగూడెం, జనవరి 7 ప్రభాతవార్త:



స్వాతంత్రోద్యమం నుంచి పురుడుపోసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లైనా ప్రజాదనరాన తగ్గకుండా అజేయంగా నిలిచిందని, ప్రజా ఉద్యమాలతో భారత గడ్డపై మరో వందేళ్లైనా వన్నె తగ్గనివ్వబోమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శతవసంతాళ ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మం నగరంలో జరగనున్న బహిరంగసభ సందర్భంగా చేపట్టిన ప్రచారజాతా బుధవారం చుంచుపల్లి మండలం, గౌతంపూర్ సింగరేణి ప్రాంతానికి చేరుకుంది. ప్రచారజాతా బృందానికి సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. గౌతంపూర్ నుంచి రుద్రంపూర్, రామవరం, కొత్తగూడెం పోస్టాఫీసు మీదుగా చుంచుపల్లి మండలపరిధిలోని విద్యానగర్ వైపాస్ సెంటరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లలో జరిగిన సభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి, ప్రచారజాతా బృందం నాయకులు ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్లుగా ప్రజలతో మమేకమై ప్రజాపోరాటాల్లో మడమతిప్పబోమని అదే సిపిఐకి బలమన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి అనేక చట్టాలు సిపిఐ పోరాట ఫలితాలేనన్నారు. జిల్లాలో భూపోరాటాలకు నాంది పలికి పేదలకు గూడు కల్పించామని తెలిపారు. పోడు సాగుచేసుకుంటున్న పేదలపక్షాన పోరాడి భూములపై హక్కు కల్పించామన్నారు. రైతు, యువజన, విద్యార్థి, మహిళా ఉద్యమాలతో ప్రజలకు మరింత చేరువయ్యామన్నారు. నియోజకవర్గంలో సిపిఐకి తిరుగులేదని త్వరలో జరగనున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయదుందుభి మ్రోగిస్తామని స్పష్టం చేశారు. జాతా సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, శేషగిరిరావు, బందెల నర్సయ్య, డాక్టర్ జయశంకర్, తెలంగాతల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్షి ్మ కుమారి, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జి.వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, ఫహీమ్, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్యా శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, పాటి మోహన్ రావు, కొత్తూరు రవి, సుధాకర్, వాడే రాములు, నగేష్, గోపికృష్ణ, పెయ్యాల రంగారావు, యూసుఫ్, ధర్మరాజు, బండి నర్సింహా, దుర్గ, సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తుల పంపిణీ

**- పంపిణీ చేసిన సర్పంచ్ చంద్ర సరిత**

బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలో గల చిన్నబీరవల్లి గ్రామపంచాయతీలోని అంగన్వాడి కేంద్రములకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా అందించిన నూతన ఏకరూప దుస్తులను చిన్నబీరవల్లి గ్రామ సర్పంచ్ చంద్ర సరిత చేతుల మీదగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పన కొరకు బిల్డింగ్ పనులను చేపించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు ఈ



కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ బాణాల రామారావు, పేరభత్తిని కృష్ణారావు, గ్రామ పెద్దలు చంద్ర శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్స్ మర్సకట్ల మరియమ్మ, మార్తి నాగలక్ష్మి ్మ, ఆయా మాచిబోయిన పద్మ అంగన్వాడి పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన వైద్యాధికారి

ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) వైద్యాధికారిగా డాక్టర్ జాలాది నాగేంద్రప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ముదిగొండ పిహెచ్సిలో వైద్యాధికారిగా విధులు నిర్వహించిన డాక్టర్ మణి హర్షిత్ మధిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లడంతో ఈ నియామకం జరిగింది. డాక్టర్ జాలాది నాగేంద్రప్రసాద్ గతంలో కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వైద్య సేవలు అందించారు. అనంతరం పీజీ వైద్య విద్య పూర్తి చేసి తాజాగా ముదిగొండ పిహెచ్సి



వైద్యాధికారిగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా మాతా–శిశు సంరక్షణ, సంక్రమణ వ్యాధుల నివారణ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరింత సమర్థవంతంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

# పట్టణంలో పేట్రేగిపోతున్న.. గంజాయిబ్యాచ్‌లు

**- యువతను చెడుతోవకు ప్రోత్సహిస్తున్న.. రాజకీయం..**

**- కళ్లెదుటే అన్ని జరుగుతున్నా స్పందించని యంత్రాంగం**

గంజాయి మత్తు యువతను పెడుత్రోవ పట్టిస్తున్నదన్న సామాజికవేత్తల ఆవేదనలకు ఇక్కడ విలువ లేకుండా పోయింది... దేశ భవిష్యత్తుకు పునాదులుగా మారాల్సిన యువత చిన్నతనంలోనే గంజాయి మత్తుకు బానిసలుగా మారి జీవితాన్ని దుర్భరం చేసుకుంటున్నారు...

ఇదే అదనుగా భావించిన కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వారిని మత్తు రూపంలో ప్రోత్సహిస్తూ ఆధిపత్య ధోరణికి హెచ్చరికలుగా నిలుస్తున్నారు... మధిర రాజకీయాల్లో కొత్త పోకడలకు వేదికలుగా మారుతున్న పరిస్థితులు రెండు దశాబ్దాల మధిర చరిత్రపై ..ప్రస్తుత మత్తు..పరిస్థితులు మాయని మచ్చగా నిలువనున్నాయా అన్న సందేహాలకు.. అవుననే అభిప్రాయాలు వెల్లడవుతున్న పరిస్థితులు ఉన్నాయి.

(మధిర ప్రభాతవార్త):

పోరాటాల పురిటి గడ్డగా మధిర చరిత్ర అజరామరం... మహా నాయకులు యోధులు మేధావులకు కళాకారులకు జన్మనిచ్చిన గడ్డ మధిర... ఖండాంతరాలకు వ్యాప్తి చెందిన మానవ వనరులు దేశ చరిత్రలో రాజకీయ చతురతను చాటి చెప్పిన నాయకుల ఘనత ఈ ప్రాంతానిది అంటే అతిశయోక్తి కాదేమో.. అభివృద్ధికి ఆమడ దూరంలో కొనసాగిన మధిర రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమ పోరాటం తొలిగుమ్మంగా ఉద్యమ స్ఫూర్తికి అడిగేసి మరోమారు తన ఖ్యాతిని చరిత్రలో తన పేరును చిరస్థాయిగా నిలుపుకుంది...ఇలాంటి మధిర నుండి భావితరాలకు మానవ వనరులుగా నిలవాల్సిన యువత ప్రాస్చత్య నాగరికత ప్రభావంతో వింత పొగడలు తొక్కుతోంది... జల్సాలు మత్తు పదార్థాలకు ప్రత్యేకించి గంజాయి డ్రగ్స్ కు పరోక్షంగా ముగ్గు చూపుతూ క్రమేనా వాటికి బానిసలుగా మారడం ఇటీవల పెరిగిపోయింది... గతంలో విద్యారంగం నామమాత్రంగా ఉన్న పరిస్థితుల్లో సామాజిక ఆర్థిక అంశాల నేపథ్యంలో నాటి పెద్దల చెప్పు చేతలకు తలొగ్గిన రీతిలోనే నేటి ఆధునిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న స్థితిలో కూడా మత్తుకు దాసోహమైన బానిసత్వంతో కొంతమంది రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగి జీవితాన్ని చిద్రం చేసుకుంటున్న పరిస్థితులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మత్తు సేవించిన తర్వాత అదుపుతప్పుతున్న మనసుతో చేస్తున్న వింత పోకడలు దౌర్జన్యపు చర్యలు దాడులకు వెనుక అడుగు వేయని స్థితులు నిత్యకృత్యంగా మారి పేట్రేగిపోతున్న పరిస్థితులు ఇటీవల పట్టణంలో వెలుగు చూస్తుండడం పరిపాటిగా మారింది.. గంజాయి డ్రగ్స్ కు యువతను ప్రభావితం కాకుండా చూసే చర్యలకు ప్రభుత్వాలు ఎన్ని రకాలైన కార్యక్రమాలు చేపడుతున్న క్షేత్రస్థాయిలో వాటి అమలు మృగ్యంగా నిరక్ష్యంగా మారడంతో యువత చెడుదారులు తొక్కే అవకాశాలు విరివిగా మారుతున్నాయి... ఈ వ్యసనానికి అలవాటు పడిన యువత అది లేకుంటే గంజాయిని సేవించకుంటే బ్రతకలేని పరిస్థితికి దిగజారడంతో వీరి జీవితాలపై కొండంత ఆశలతో ఉన్న తల్లిదండ్రుల పరిస్థితి బానిసలుగా మారిన తమ పిల్లలను చూసి కన్నీరు మున్నీరవుతున్న పరిస్థితులు. దశాబ్దం క్రితం గుడుంబా బారిన పడి 30 ఏళ్లు దాటకుండానే యువకులు గతించి పోవడంతో చిన్నతనంలోనే దూరమైన ఎందరో మహిళల పరిస్థితిని చూసిన ఈ ప్రాంతం ప్రస్తుతం గంజాయి డ్రగ్స్ ప్రభావానికి లోనైన యువతతో ఆందోళన చెందుతుంది..

**- రాజకీయం మాటున మత్తుకు ప్రోత్సాహం**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితోమోడల్ పట్టణంగా రూపాంతరం చెందేందుకు అడుగులు వేస్తున్న మధిర పట్టణం మత్తు పదార్థాల బారిన పడిన యువత కు కేరాఫ్ గా మారుతోంది.. ఈ వ్యసనాలకు అలవాటు పడిన యువత పేద మధ్యతరగతి దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే కావడంతో దీనిపై కఠినమైన చర్యలు తీసుకునే పరిస్థితులు చేయి దాటిపోయాయి అన్న సమాధానాలు పోలీసులు వ్యక్తం చేస్తుండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. మత్తు సేవించకుంటే మనగడే కష్టంగా మారిన పరిస్థితులు ఆ మత్తును సేవించాలంటే కావలసిన డబ్బు దొరకని పరిస్థితులు యువతను పెడుదారులకు ఆకర్షితులను చేస్తున్న పరిస్థితి. దీనిని ఆసరా చేసుకున్న కొంతమంది స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం యూత్ కు ఐకాన్ గా నిలిచి ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రోత్సహిస్తుండడం ఇటీవల కొంత కాలంగా ఆందోళనలకు గురి చేసే పరిస్థితికి దారితీస్తోంది. మత్తులో ఏం చేస్తున్నాడు ఏం చేస్తే మంచిదో చెడో తెలియని స్థితిలో నాయకుడు చెప్పిందే వేదం గా సదరు నాయకుడికి వ్యతిరేకుల పట్ల దాడులకు దిగుతున్న పరిస్థితి కొనసాగుతోంది.. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న కొద్దికాలంలోనే మధిర పట్టణం గ్యాంగులకు పుట్టినిల్లుగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే అవకాశం ఉందంటూ రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తుండడం పరిస్థితికి అద్దం పడుతుంది.

**- గంజాయి.. దారులను అడ్డుకునే చర్యలేవి..**

చాప కింద నీరులా గంజాయి విక్రయాలకు డ్రగ్స్ విక్రయాలకు కేంద్రంగా మారుతున్న మధిరలో ఈ వ్యవహారాన్ని అడ్డుకునే వ్యవస్థ లేకపోవడం ఉన్న చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం జరుగుతుందన్న విమర్శలు ఉన్నాయి.. ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు పోలీస్ శాఖ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాలు ఎన్ని ఉన్నా అంతరాష్ట్ర సరిహద్దుగా ఉన్న మధిర ప్రాంతానికి విభిన్నదారుల్లో వస్తున్న గంజాయి మత్తు పదార్థాలు బానిసలుగా మారిన యువతకు సమయానుకూలంగా సరఫరా అవుతూనే ఉన్నాయి. ఎన్నికలప్పుడే రాజకీయాలు అన్న పరిస్థితులకు భిన్నంగా అంది వచ్చిన అవకాశాలనే ఆసరా చేసుకోవాలన్న కొంతమంది రాజకీయ నాయకులు ప్రలోభాలకు యువత బంధీగా మారడం కొంత ఆవేదనను మిగులుస్తోంది. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత పట్ల పేద బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రుల ఆశలను ఆకాంక్షలను నీరు కారుస్తున్న పరిస్థితుల నుండి ఇప్పటికైనా రాజకీయం మాటున జరుగుతున్న తోడ్పాటు సహకారాలను తగ్గించి ఆ యువతే ఈ ప్రాంత భవిష్యత్తుకు పునాదులుగా చేసేందుకు రాజకీయ నాయకులు మనసు మార్చుకొని వ్యవహరించాలని తల్లిదండ్రులు ఆవేదన తో వేడుకుంటున్నారు. ఇదేక్రమంలో నియంత్రించవలసిన వ్యవస్థలు కూడా తమ విధి నిర్వహణను బాధ్యతాయుతంగా చేపట్టాలని మధిరను డ్రగ్స్ గంజాయి రహిత పట్టణంగా నియోజకవర్గంగా మార్చేందుకు కృషి చేయాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు.

**- ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం: సిఐ దోమల రమేష్**




గంజాయి మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించాము. గంజాయి అమ్మకాలు సేవించే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. తల్లిదండ్రులతోపాటు ప్రజలు మత్తు పదార్థాలకు సంబంధించి తెలిసిన సమాచారం అందించి నిర్మూలన చర్యల్లో పోలీస్ శాఖకు తోడ్పాటు అందించాలి.




# సేవాభావానికి చిరునామాగా బోనకల్ గ్రామపంచాయతీ 9.వ వార్డ్ మెంబర్ లావణ్య శివకృష్ణ దంపతులు

**- అభినందించిన బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, కొండ**



బోనకల్, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బోనకల్ గ్రామంలోని పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందాలనే లక్ష్యంతో, బోనకల్ గ్రామపంచాయతీ 9వ వార్డు మెంబర్ లావణ్య శివకృష్ణ దంపతులు గురుకులాల అప్లికేషన్ ఆన్లైన్ సేవలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్ విధానం తప్పనిసరిగా మారడంతో, కంప్యూటర్ అవగాహన లేకపోవడం, ఇంటర్నెట్ సదుపాయాల కొరత కారణంగా అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన లావణ్య శివకృష్ణ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన స్వంత ఖర్చులతో సేవలు అందిస్తున్నారు. అప్లికేషన్ ఫిల్లింగ్, సర్టిఫికెట్ల అప్‌లోడ్, ప్రింట్ అవుట్ వంటి అన్ని ప్రక్రియలను ఎలాంటి ఫీజు తీసుకోకుండా నిర్వహిస్తూ, విద్యార్థులు ఎలాంటి పొరపాట్లు లేకుండా దరఖాస్తు చేసుకునేలా మార్గనిర్దేశం చేస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ సేవల ద్వారా అధికంగా లాభపడుతున్నారు. రోజూ పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు లావణ్య శివకృష్ణ వద్దకు వచ్చి అప్లికేషన్‌లు చేయించుకుంటూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ మాట్లాడుతూ...లావణ్య శివకృష్ణ దంపతులు చేస్తున్న ఈ సేవల వల్ల పిల్లలకు మంచి విద్యా భవిష్యత్తు దక్కే అవకాశం కలిగిందని , ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే ప్రతి ఒక్కరికి గ్రామపంచాయతీ పరకవర్గం అండగా నిలుస్తుందని, ఈ సేవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి మంచి ర్యాంకులు సాధించి ఉద్యోగ అవకాశాలు రాబట్టుకోవాలని కోరుతూ లావణ్య శివకృష్ణ దంపతులను అభినందించారు. లావణ్య శివకృష్ణ దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు లావణ్య శివకృష్ణ దంపతులను అభినందిస్తూ, ఇలాంటి సేవాభావం కలిగిన వారు సమాజానికి ఆదర్శమని కొనియాడుతున్నారు.

# రావినూతల స్కూలును ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్, మండల విద్యాధికారి దామల పుల్లయ్య

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలో గల జిల్లా ప్రజా పరిషత్ రావినూతల పాఠశాలను సందర్శించిన మండల్ స్పెషల్ ఆఫీసర్ విజయభాస్కర రెడ్డి మండల విద్యాధికారి దామల పుల్లయ్య .పాఠశాలలో ఉన్న లైబ్రరీ, ల్యాబ్, పరిశీలించి విద్యార్థులతో ఇంటరక్ట్ అయ్యారు. బుధవారం రిలే అయిన టి సాట్ ప్రోగ్రాం లో సమావయసుకులతో ఎలా ప్రవర్తించాలి అనే అంశం ను పరిశీలించారు. మరియు విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసారు. సంతృప్తి వ్యక్తం చేసారు.



# కదం తొక్కుతూ ఖమ్మంకు రండి!

- ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ శతాబ్ది లక్ష్యం
- జమ్ముల జితేందర్ రెడ్డి వందేళ్ల పోరాట చరిత్రతో ముందుకు..
- జనవరి 18న ఖమ్మంలో సిపిఐ శతాబ్ది బహిరంగ సభ
- ఉద్యమాల గుమ్మమైన ఖమ్మం నుంచి ప్రజా ఉద్యమానికి పిలుపు
- నగరమంతా జీపు జాతాతో జోష్
- నిజాం వ్యతిరేక పోరాటం నుంచి నేటి ప్రజా పోరాటాల వరకూ..
- సిపిఐ చరిత్రే ప్రజల చరిత్ర
- పాటలతో ప్రశ్నించిన కళాకారులు..
- ప్రజా నాట్యమండలి కళారూపాలు ప్రత్యేక ఆకర్షణ



ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలో నిర్వహించిన జీపు జాతాకు విశేష స్పందన లభించింది.



**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వందేళ్లుగా సిపిఐ నిరంతరంగా పోరాటాలు సాగిస్తోందని, అధికార యావ లేకుండా ప్రజల పక్షాన నిలిచిన పార్టీ సిపిఐ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. బుధవారం శతాబ్ది ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలో నిర్వహించిన జీపు జాతా ఎన్టీఆర్ సర్కిల్, గ్రెయిన్ మార్కెట్, పాత బస్టాండ్ సెంటర్, ముస్తఫానగర్, రోటరీ నగర్, రామన్నపేట, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో జితేందర్ రెడ్డి మాట్లాడుతూ..1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ, స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఆ తర్వాత నిజాం వ్యతిరేక పోరాటంలోనూ విరోచిత పాత్ర పోషించిందన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలి తీర్మానం చేసింది కమ్యూనిస్టు పార్టీయేనని, ఆ తర్వాతే కాంగ్రెస్ ఆ దిశగా అడుగులు వేసిందని గుర్తు చేశారు. పేషావర్, మీరట్ కుట్ర కేసుల పేరుతో బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్టులపై తీవ్ర నిర్బంధాలు విధించిందని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం నిజాం స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్న సమయంలో, తెలంగాణను భారతదేశంలో విలీనం చేయాలంటూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సిపిఐ నాయకత్వం వహించిందని, ఆ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం సాగిన ఆ మహోద్యమం తెలంగాణ సమాజంలో చైతన్యాన్ని నింపిందని, భూ సంస్కరణలు, దున్నేవాడికే భూమి, బ్యాంకుల జాతీయకరణ, జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక విజయాలు కమ్యూనిస్టు పోరాటాల ఫలితమేనని వివరించారు. 2024 డిసెంబర్ 26 నుంచి దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు కొనసాగుతున్నాయని, వాటి ముగింపు సభ జనవరి 18న ఖమ్మంలో జరగనున్నందున వేలాది మంది తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఉద్యమాల గుమ్మమైన ఖమ్మం నగరం వామపక్షాలకు ఎప్పుడూ అండగా నిలిచిందని, అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.కే. జానిమియా, మహ్మద్ సలాం, కొండపర్తి గోవిందరావు, జిల్లా నాయకులు పోటు కళావతి, సిహెచ్ సీతామహలక్ష్మి, పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న కళారూపాలు :జీపు జాతా సందర్భంగా ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన పాటలు, నాటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమకాలీన రాజకీయ–సామాజిక పరిస్థితులను ప్రతిబింబించే పాటలు ప్రజలను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఆరెంపుల సతీష్, పల్లెసుద్దుల శ్రీను, మనోజ్, చంద్రావు, శ్రీకాంత్, శాంతి, మృతేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ మైనార్టీల ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు ఘన సన్మానం

- మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీలకు 20 సీట్లు ఇవ్వాలి
- న్యాయం, ఆర్థిక సహాయం కోరిన నేతలు



**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త :** ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏపీసీ నెంబర్ చోట బాబా, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్‌తో పాటు సీనియర్ నేతలు సయ్యద్ మహమూద్, సయ్యద్ ఫరీద్ ఖాదిరి, మహమ్మద్ వసీం, మహమ్మద్ ముహమ్మద్ గౌస్, మొహమ్మద్ ఫజల్, మహమ్మద్ యాకుబ్ పాషా, సయ్యద్ ఉమర్, మొహమ్మద్ ఖదీర్, మహమ్మద్ కైసర్, మహమ్మద్ ఖదీర్ ఉల్లా, సయ్యద్ మేరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న ఖమ్మం మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీలకు కనీసం 20 సీట్లు కేటాయించాలని, ప్రభుత్వాన్ని గెలిపించే బాధ్యత మైనార్టీలు తీసుకుంటాయని తెలిపారు. అలాగే ముస్లిం మైనార్టీలకు ఆర్థిక సహాయ లోన్లు మంజూరు చేసి ఆదుకోవాలని, రాష్ట్రస్థాయి, జిల్లా, టౌన్ స్థాయి పదవుల్లో మైనార్టీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

# “సత్తుపల్లి జిల్లా” మళ్లీ తెరపైకి...

- ముఖ్యమంత్రి, మంత్రుల్ని కలిసి వివరించిన ఎమ్మెల్యే దంపతులు....





**సత్తుపల్లి జనవరి 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే రాజకీయంగా ఖమ్మం జిల్లా కు ఒప్రత్యేకత ఉండగా, అందుకుసత్తుపల్లి నియోజకవర్గానికి మరో ప్రత్యేక పేరుంది. ఈ నియోజకవర్గంలో గెలిచిన స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ఎన్నో పదవులు అలంకరించగా, ఆయన తనయుడు జలగం ప్రసాద్ రావు, ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి, లుఈ నియోజకవర్గ ప్రాతినిధ్యం వహించిన ఎద్దరో మహానుభావుల ఏలినసత్తుపల్లికి నూతనంగా జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పట్టా దయానంద విజయ్ కుమార్ లు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలుసుకొని సత్తుపల్లిని కొత్త జిల్లాచేయాలని సమగ్రంగా నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులను వివరించటం జరిగింది. ఆంధ్ర రాష్ట్ర సరిహద్దులైన తూర్పు ,పశ్చిమ, కృష్ణ, జిల్లాల సరిహద్దున ఉన్న సత్తుపల్లి నియోజకవర్గం రాజకీయంగా, విద్యా, వైద్య,వ్యాపార రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతూ ఉన్న ఈ ప్రాంతం జిల్లా కేంద్రం చేయటం వల్ల ఈ ప్రాంతం లోని ప్రజానీకానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే దంపతులు ముఖ్యమంత్రి కి వివరించటం జరిగింది. జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కోసం 129 రోజులు దీక్షలు.. సత్తుపల్లి కేంద్రంగా జిల్లా ను ఏర్పాటు చేయాలని నిరసనగా పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 114 సంఘాలు ఆధ్వర్యంలో 29 అక్టోబర్ 2016 నుండి 6 మార్చి 2017 వరకు 129 రోజులు శాంతియుతంగా దీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ఆనాటి ఎంపీ నేటి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 6 మార్చి 2017 సందర్శించి భవిష్యత్తులో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసేటట్లయితే సత్తుపల్లి జిల్లా ఏర్పాటుకు ముందు ఉంటానని జిల్లా సాధనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చి దీక్షా శిబిరాన్ని విరమింప చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న 33 జిల్లాలతో పాటు అదనంగా మరో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని స్వయంగా ప్రకటించడంతో,ఎంతో కాలం నుంచి ఈ నియోజకవర్గ ప్రజలు కొత్త జిల్లా కోసం ఎదురుచూస్తున్న ప్రజానీకానికి బుధవారం నాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు కలిసి జిల్లా కావాలని కోరడంతో కాంగ్రెస్ ప్రభుత్వం లో సత్తుపల్లికొత్త జిల్లా రూపురేఖలు దిద్దుకుంటదని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు, పలు సమస్యలను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను బుధవారం సెక్రటేరియట్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు కలిసి వివరించడం జరిగింది. ఎమ్మెల్యే దంపతులు సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని మంత్రులు వారికి హామీ ఇచ్చారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన గనుల శాఖ అధికారి...

**కొత్తగూడెం, జనవరి 7 ప్రభాతవార్త:**



వార్త దిన పత్రిక క్యాలెండర్ 2026 ను గనుల శాఖ సహాయ సంచాలకులు దినేష్ కుమార్ ఆవిష్కరించారు. వార్త పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఐ పరుశురాం, వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్, నాగేశ్వరరావు, శివరాం పాల్గొన్నారు.

# సర్పంచ్ ల సన్మాన మహోత్సవానికి హాజరు కావాలి...

- ఐటిడిఏ పీఓను ఆహ్వానించిన జాక్ నాయకుల...

**కొత్తగూడెం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త:** ఈ నెల 12 వ తేదీన జిఎల్ఎస్ జాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ సన్మాన మహోత్సవ అభినందన సభకు హాజరు కావాలని ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి ని జిఎల్ఎస్ జాక్ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఆహ్వానించారు. జిల్లా కేంద్రంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా నూతనంగా ఎన్నికైన గిరిజన లంబాడి సర్పంచ్, ఉప సర్పంచ్ లకు గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించి శాలుతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. లావుడ్య ప్రసాద్ నాయక్,లకావత్ వెంకటేశ్వర్లు,భూక్యా వెంకట్,అధికార ప్రతినిధి రవి రాథోడ్,జాయింట్ సెక్రటరీ జర్పుల లచ్చు నాయక్ తదితరులు.



# సీతారామ డీస్ట్రిబ్యూటరీ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ

కెనాల్ భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, జనవరి 07, ప్రభాతవార్త :**

సీతారామ డీస్ట్రిబ్యూటరీ కెనాల్ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అదనపు కలెక్టర్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులకు భూసేకరణపై, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.సీతారామ ప్యాకేజీ 2 సంబంధించి 12ఎల్ఆర్ఎం1 మైనర్ కాల్వ ద్వారా కల్లూరు, పెనుబల్లి మండలాల్లో 12 వేల 454 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందుతుందని, దీనికి సంబంధించి అవసరమైన భూముల సేకరణ కోసం పెనుబల్లి మండలంలో ఎస్.డి.ఆర్. ప్రక్రియ ఫిబ్రవరి 3, 2026 నాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా ఎంజాయ్ మెంట్ సర్వే పురోగతి వివరాలను ఆరా తీసిన అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. సీతారామ ప్రాజెక్టు డీస్ట్రీబ్యూటరీ కాల్వలకు సంబంధించి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేసి 45 రోజులు గడువు ముగిసిన తర్వాత భూముల సేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ సభ నిర్వహించి చట్టం ప్రకారం అవార్డు జారీ, తదుపరి చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, సర్వేయర్లు, సంబంధిత మండల తహసిల్దార్ లు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
- మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై

ఎన్నికల సంఘం కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం, జనవరి 07, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షి ంచగా, ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ జిల్లాల వారీగా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షి ంచి మాట్లాడుతూ, ఈ నెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15వ తేదీన విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. అవసరమున్న అన్నిచోట్లా వెబ్ కాస్టింగ్ కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ జాబితా లపై 192 అభ్యంతరాలు రాగా, ఇప్పటికి 129 అభ్యంతరాలను పరిష్కరించినట్లు, మిగులు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉన్న సిబ్బంది డాటాను మునిసిపల్ ఎన్నికల లోను తీసుకోనున్నట్లు అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్, నర్సింహ, రామచందర్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్ట్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 7, ప్రభాతవార్త:**



తెలుగువారింట సంక్రాంతి కొత్తనందళ్ళతో భోగి మంటలలో, బొమ్మల కొలువులతో, రంగు రంగుల రంగవల్లులతో, గొబ్బెమ్మలతో, హరిదాసు కీర్తనలు సందళ్ళు జరుపుకున్నారు. హార్వెస్ట్ పాఠశాలలో ఉత్సాహంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయు విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సంబురాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి , డైరెక్టర్ ఆర్.సతీష్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బొమ్మల కొలువులు, ఎడ్లబండిని, దోళ్ళను, పిల్లలచే హరిదాసు వేషధారణను, గాలిపటాలను ఏర్పాటుచేసి పల్లె వాతావరణం ప్రతిబింబించే లాగా పాఠశాల ఆవరణను ముస్తాబు చేశారు. అనంతరం చిన్నారులకు బోగిపండ్లను వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రైమరీ హెచ్.యం. మానన, ఇంచార్జెన్ స్నేహ, శ్యామల, సెప్ ఇంచార్జ్ ఉమామహేశ్వర రావు, నాగరాజు, వి.ఎన్.ఆర్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహణ

- జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత

**ఖమ్మం, జనవరి 07, ప్రభాతవార్త :**



నేడు (జనవరి 8న) అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయి ఆటల పోటీల యందు పాల్గొని మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను ఈ వేడుకలలో అందజేయనున్నట్లు, ఈ వేడుకలలో భారీ సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీఎంను కలిసిన కార్పొరేటర్ రాపర్తి శరత్

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 7, ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అతని తనయుడు తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ నేత సాదు రమేష్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రిని బుధవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు, తెలియజేశారు.

# 11 న అంజద్ పాషా సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్ జనవరి 7 ప్రభాతవార్త:**



ఎస్కే అంజద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11 న ఖమ్మం రిక్కాబ్ బజార్ ఉన్నత పాఠశాల ఆవరణలో సినీ సంగీత విభావరి జరుగుతుందని అధ్యక్షులు షేక్ అంజాద్ పాషా తెలిపారు. నూతన సంవత్సరం, సంక్రాంతిని పురస్కరించుకొని జిల్లాకు చెందిన ప్రముఖ గాయనీగాయకులచే సంగీతోత్సవం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పాషా కోరారు.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలు

**- యువత భవిష్యత్తును మార్చే విప్లవాత్మక కార్యక్రమం**

**- రాష్ట్ర క్రీడా శాఖల మంత్రి వాకిటి శ్రీహరి**

**- ప్రతి గ్రామంలో యువత క్రీడల్లో ముందుండాలి**

**- పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07:**




అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా పోటీ నిర్వహిస్తుందని, సీఎం కప్ 2025-26 యువత భవిష్యత్తును మార్చే విప్లవాత్మక కార్యక్రమంఅని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర క్రీడా శాఖ, పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి శాఖల మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. అయన బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిసి మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సీఎం కప్ 2025-26 కార్యక్రమంలో భాగంగా క్రీడ జ్యోతిని వెలిగించి టార్చ్ రన్ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి



రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహించి, ప్రతి విద్యార్థిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,ఆరోగ్యవంతమైన జీవనశైలిని పెంపొందించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి గల ఆలోచనకు సీఎం కప్ 2025-26 ప్రతిరూపం అని ఆయన అన్నారు. గ్రామాల్లోని ప్రతి క్రీడాకారుడిని రాష్ట్రస్థాయి వేదిక వరకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం అని, సీఎం కప్ ద్వారా క్రీడలను జీవితంగా మార్చుకునే అవకాశాన్ని యువతకు అందిస్తున్నామని అన్నారు. అనంతరం పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూపినపాక నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో యువత క్రీడల్లో ముందుకు రావాలని, సీఎం కప్ ద్వారా క్రమశిక్షణతో కూడిన బలమైన భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్ , ఎంపీడీఓశ్రీనివాసరావు,ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , సమితి సింగారం సర్పంచ్ మాధవరావు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం భాష , కూనవరం సర్పంచ్ ఎనిక సరిత , లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, కట్టు మల్లారం సర్పంచ్ జగడి ప్రసాద్ , గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, తోగూడెం సర్పంచ్ మడకం కృష్ణ , విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు , మండల ముఖ్య నాయకులు, విద్యార్థులు,

# మణుగూరు




# ఎస్సి కాలనీ శ్మశాన వాటికకు దారి మంజూరు చేయండి

**- తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 07:**



అశ్వాపురం గ్రామంలోని శ్మశాన వాటికకు దారిని కోరుతూ అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్,ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ అశ్వాపురం తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీ లో గల చింతల చెరువు కు దగ్గర లోని శ్మశాన వాటిక కు దారి కోసం తహశీల్దార్ ఎ మణిధర్ ను కలసి అభ్యర్థించారు.అశ్వాపురం ఎస్.సి కాలనీలో ఎవరైనా చనిపోతే ఇండ్ల మధ్యలో నుంచి పెళ్లిళ్లు,ఫంక్షన్లు పండగల సమయంలో కూడా ఇండ్ల మధ్య నుంచి మృతదేహాలను తీసుకుని వెళ్లాల్సి న పరిస్థితి వస్తున్నది, కావున ఊరి బయటి నుండి శ్మశాన వాటికకు మృతదేహాలను తీసుకుని వెళ్ళుటకు గతం లో ఉన్న కాలిబాట సుమారు 120 మీటర్లను గ్రామపంచాయతీ వారికి కేటాయించగలరని కోరారు.పంచాయతీ కి కేటాయిస్తే అట్టి రోడ్డు ను అభివృద్ధి చేస్తామని వినతి పత్రం ను అందచేయగా ఇట్టి విషయాన్ని తహసిల్దార్ మణిధర్ త్వరగా పరిష్కరిస్తానని తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన డీడబ్ల్యూవో స్వర్ణలత లేనినా

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి07:**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) నందు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం డి డబ్ల్యూ వో స్వర్ణలత లెనినా, సిడిపిఓ విజయలక్ష్మి లు పర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 18న ఆటో కార్మికులు ఖమ్మంకు పెద్ద ఎత్తున తరలిరావాలి

**- సిపిఐ మణుగూరు పట్టణ, మండల కార్యదర్శులు దుగ్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబులు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07:**

18వ తేదీన ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభకు ఆటో కార్మికులు వారి కుటుంబాలు, అసంఘటితరంగా కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబులు పిలుపునిచ్చారు బుధవారం స్థానిక సురక్షా బస్టాండ్ అడ్డా (ఏఐటియుసి) ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా దుర్గాల సుధాకర్ , జక్కుల రాజబాబు, లు హాజరై మాట్లాడుతూసీపీఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు వేడుకలను ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఖమ్మం ఎస్ ఎన్ బి జి ఆర్ కాలేజీలో పెద్ద ఎత్తున కని విని ఎరుగని రీతిలో బహిరంగ



సభ జరగనుందని ఈ బహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది తో పెద్ద ఎత్తున జరపనున్నామని,40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఈ బహిరంగ సభకు అన్ని రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరాను న్నారని అన్నారు. దీని కోసం మణుగూరు నుండి వేలాదిగా తరలిరావాలని వారు కోరారు.ఈ సమావేశంలోఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల బిక్షం, ఆటో యూనియన్ అధ్యక్షులు ఏ ఎం. రాజు, గౌరవ అధ్యక్షులు చారి, ఆటో యూనియన్ నాయకులు వీరభద్రం శంకర్, సాంబ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

**- సమస్య తెలియజేయండి**

**- పరిష్కరించే బాధ్యత మాది**

**- చింత్రియాల సర్పంచ్ కోర్సా అలివేలు, ఉపసర్పంచ్ వెన్నా**

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 07:**

చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ కోర్సా అలివేలు ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ పంచాయతీలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు యుపిఎస్ స్కూల్,అంగన్వాడి,పల్లె దవాఖానా కు,గ్రామ పంచాయతీ పరిధి లోని ప్రతి వార్డుకు తిరిగి ఏ ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకొన్నారు.వాటిని వెంటనే పరిష్కరించటానికి అలాగే దీర్ఘకాలిక సమస్యలతో ఉన్న వాటిని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం నుండి మన గ్రామ పంచాయతీకి వచ్చే ఫండ్ రిలీజ్ కాగానే డ్రైనేజీలు కల్వర్టులు సిసి రోడ్లు తక్షణమే నిర్మాణం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అలాగే గ్రామపంచాయతీ భవనం నెల రోజుల లోపు సిద్ధమై ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చేటట్లు కృషి చేస్తామని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే చేయడానికి ప్రణాళిక రూపొందించామని,వీధి దీపాలు,కరెంటు స్తంభాలు మురుగునీటి సమస్య మంచినీటి సమస్య ఎక్కడ ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని,మీ సమస్యలను పరిష్కరించటం మా బాధ్యత అని ఈ సందర్భంగా ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శాంతి,పాఠశాల హెచ్ఎం భాస్కర్,ఎంయల్ హెచ్ పి,ఎ ఎన్ఎం లు,అంగన్వాడీ కార్యకర్త అరుణకుమారి, ఆశా వర్కర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పీవీ కాలనీ వాసుల కోసం జీఎం అఫీస్ మీదుగా ఆర్టీసీ బస్ సర్వీస్‌లు నడపాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :**

మణుగూరు మండలంలో సమితి సింగారం ప్రధాన రహదారి వెంబడి రోడ్డు విస్తరణ పనుల వల్ల పీవీ కాలనీ మీదుగా నడిచే బస్సు సర్వీసులను నిలుపుదల చేశారని దారి మళ్లింపు చర్యలు చేపట్టి పీవీ కాలనీవాసుల కోసం జిఎం ఆఫీస్ మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసులను నడపాలని కోరుతూ మణుగూరు ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ సురేందర్ కు మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు బుధ వారం వినతి పత్రాన్ని అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



గడచిన నెల రోజులుగా రోడ్డు విస్తరణ పనుల పేరిట పీవీ కాలనీ ఏరియాకు బస్ సర్వీస్ లు నిలుపుదల చేయడం తో కార్మికులు, మహిళలు, వృద్ధులు చిన్నారులు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, ఇమ్రాన్, సర్వే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# "వార్త" దినపత్రికకు జర్నలిజంలో ప్రత్యేక స్థానం...

**- ఇల్లందు ఎస్‌హెచ్‌ఓ తాటిపాముల సురేష్**







**ఇల్లందు, జనవరి 7, ప్రభాతవార్త:**
జర్నలిజం రంగంలో ˇవార్తకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రత్యేక కథనాలతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఏకైక పత్రిక ˇవార్త అని ఇల్లందు ఎస్‌హెచ్‌ఓ తాటిపాముల సురేష్ పేర్కొన్నారు. బుధవారం ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో "వార్త" దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా "వార్త" యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ పార్టీకి మద్దతు ఇవ్వకుండా, జరిగిన సంఘటనలను కళ్లముందు జరుగుతున్నట్లుగా చూపిస్తూ జర్నలిజం రంగంలో "వార్త" దినపత్రిక్త తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందన్నారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ˇవార్త పనిచేస్తూ, ప్రజల సమస్యలను ప్రతిరోజూ వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. వార్త దినపత్రిక్త రోజు రోజుకు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో "వార్త" ఆర్‌సి ధరావత్ వీరన్న, వార్త అర్బన్ మహేందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్, ప్రజా జ్యోతి ఆర్‌సి ఇంచార్జ్ బత్తుల రాధాకృష్ణ, దిశ అర్సీ ఇంచార్జ్ రిపోర్టర్ ఆవుల భాస్కర్, ఏబీఎన్ రిపోర్టర్ బొమ్మగాని రమేష్, 99 టీవీ రిపోర్టర్ తాడూరి శేఖర్, ప్రజా జ్యోతి టౌన్ రిపోర్టర్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే "వార్త" ఎజెండా

**- క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖ వైద్యులు**

**డాక్టరు జి.మోతిలాల్, డాక్టరు జి.రామ్ నివాస్**



**ఇల్లందు, జనవరి 07, ప్రభాతవార్త:**
ప్రజల సమస్యలను ఎజెండా గా ప్రభుత్వం దృష్టికి వార్తల రూపంలో తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తున్న వార్త పత్రిక కృషి గొప్పదనిప్రముఖ శిశువైద్య నిపుణులు డాక్టరు జి. మోతిలాల్ (ఎంబీబీఎస్ డిసిహెచ్) ప్రముఖ ఫిజీషియన్ డాక్టరు జి. రామ్ నివాస్ (ఎండి) అన్నారు.ఇల్లందు పట్టణంలోని ప్రముఖ వైద్యులు బుధవారం "వార్త" దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక హాస్పిటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ శిశువైద్య నిపుణులు డాక్టరు జి. మోతిలాల్ (ఎంబీబీఎస్ డిసిహెచ్) ప్రముఖ ఫిజీషియన్ డాక్టరు జి. రామ్ నివాస్ (ఎండి) ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా "వార్త" దినపత్రిక విలువలతో కూడిన జర్నలిజానికి నిలువుటద్దంగా నిలుస్తోందని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలికితీయడంలోనూ, ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని పాఠకులకు అందించడంలో ఖవార్తఖ ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఈ నూతన క్యాలెండర్ ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది జి. ప్రకాష్, జి. రామ్ కిషన్, వార్త ఆర్ సి ధారావత్. వీరన్న పాల్గొన్నారు.

## జిఎంను కలిసిన సిపిఐ నాయకులు

**ఇల్లందు అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త :** సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య ఆధ్వర్యంలో తిలక్ నగర్, విజయలక్ష్మి ్మ నగర్,గ్రామ వార్డు మెంబర్లు, సిపిఐ నాయకులు సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తిలక్ నగర్, విజయలక్ష్మి ్మ నగర్ గ్రామపంచాయతీలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, విద్యుత్,నీటి సమస్యను పరిష్కరించాలని జిఎం కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, మండల కార్యదర్శి బొబ్బిశెట్టి సత్యనారాయణ, ఉపసర్పంచ్ షేక్ కాసిం, వార్డు మెంబర్లు రెంటాల సదానందం, కళావతి, సనప సరోజ, గుగులోతు మల్లిక, సిపిఐ నాయకులు గుగులోత్ కృష్ణ, మంచాల వెంకటేశ్వర్లు, తాండ్ర లక్ష్మీనారాయణ, గుడిమిల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వంలోనే చర్చిల అభివృద్ధి సాధ్యం

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు, జనవరి 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అందులో భాగంగా చర్చిల అభివృద్ధి ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. బుధవారం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సీఈఆర్ క్లబ్‌లో క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏసుక్రీస్తు సమస్త జనులకు మంచి చేయాలని, ప్రజలందరూ సుసంతోషాలతో విరాజిల్లాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పేదలందరికీ అందేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, క్రైస్తవ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దిండిగల రాజేందర్

**ఇల్లందు, జనవరి 7, ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి బుధవారం ఖమ్మం జిల్లాకు విచ్చేసిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్వగృహంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి స్వాగతం పలికారు.పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి విజయాలు సాధించేలా కృషి చేయాలని కేటీఆర్ సూచించినట్లు దిండిగల రాజేందర్ తెలిపారు.

## పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలి: కేటీఆర్

**ఇల్లందు అర్బన్, జనవరి 6, ప్రభాతవార్త:**



పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకులకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచి గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మానికి విచ్చేసిన బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఇల్లందు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ బానోతు హరి ప్రియ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ భూక్య దళ్ సింగ్ నాయక్, మాజీ పీ ఏ సీ ఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతరకు టీఎస్‌ఆర్‌టీసీ సర్వం సిద్ధం

**- భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు..**

**- ఖమ్మం ఆర్‌ఎం సరిరాం ఆదేశాలు**

**ఇల్లందు అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త:**
ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందిన సమ్మక్కసారలమ్మ మేడారం జాతరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్‌టీసీ) భారీ ఏర్పాట్లు చేస్తోంది. జనవరి 28 నుంచి 31, 2026 వరకు జరగనున్న ఈ మహా జాతర కోసం ఖమ్మం రీజియన్‌లో పక్కా ప్రణాళికలు సిద్ధం. ఈ మేరకు ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం అన్ని డిపోల మేనేజర్లు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశంచేశారు.సమావేశంలో మాట్లాడిన ఆర్‌ఎం సరిరాం, మేడారం వెళ్లే లక్షలాది మంది భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సురక్షిత ప్రయాణమే లక్ష ్యంగా ప్రత్యేక బస్సులు, సిబ్బంది కేటాయింపు, రూట్ ప్లానింగ్‌పై దృష్టి సారించారు.ప్రధాన ఏర్పాట్లు:రద్దీకి అనుగుణంగా అన్ని ప్రధాన కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సులు నడపాలి.జాతర విధుల్లో పాల్గొనే సిబ్బందికి తగిన సూచనలు జారీ.ట్రాఫిక్ సమస్యలు లేకుండా, తక్కువ సమయంలో భక్తులు మేడారం చేరేలా రూట్ మ్యాప్‌లు సిద్ధం చేయాలి."టీఎస్‌ఆర్‌టీసీ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ముందుంటుంది. మేడారం జాతరలో భక్తులకు సురక్షి తమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే మా ప్రథమ ప్రాధాన్యత," అని సరిరాంపేర్కొన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ సంపత్, సెక్యూరిటీ ఆఫీసర్ కోటాజీ, డిపో మేనేజర్లు శిబప్రసాద్



(ఖమ్మం), రామయ్య (మధిర), రాజ్యలక్ష్మి (కొత్తగూడెం), లక్ష్మీ ్మనారాయణ (సత్తుపల్లి), జంగయ్య (భద్రాచలం), శ్యామ్ సుందర్ (మణుగూరు), ఇల్లందు టీఐ సునీత తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ కాలనీలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## సర్పంచ్ చొరవతో మంచినీటి బోరు ఏర్పాటు

దమ్మపేట, జనవరి 7 ప్రభాతవార్త:

గత కొంతకాలంగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న అర్బన్ కాలనీ వాసుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. బుధవారం



దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబుల ప్రత్యేక చొరవతో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక నిధుల నుండి మంచినీటి బోరు వేయించటం జరిగింది. సర్పంచ్ రమాదేవి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల మాట్లాడుతూ మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన పంచాయతీ పాలక మండలి సభ్యులకుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ దమ్మపేట పట్టణ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల ప్రసాద్, దేవయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొనారు.

# వాసవిక్లబ్ అధ్యక్షునిగా బచ్చు రవిచంద్ర

దమ్మపేట, జనవరి 7 ప్రభాతవార్త:

దమ్మపేట వాసవి క్లబ్ అధ్యక్షునిగా బచ్చు రవిచంద్ర ఎన్నికయ్యారు. మండల కేంద్రం దమ్మపేట వాసవి భవన్‌లో బుధవారం వాసవి క్లబ్




నూతన కార్యవర్గాన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో అధ్యక్షడిగా బచ్చు రవిచంద్ర, సెక్రటరీగా ముత్త పుల్లారావు, ట్రెజరర్‌గా మహంకాళి జగదీష్, రీజియన్ సెక్రటరీగా మండవల్లి సురేష్‌ల ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వాసవి క్లబ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. పలువురు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం టౌన్ ప్రెసిడెంట్ దారా ప్రసాద్, అత్తలూరు పోసి, సాయి, ప్రదీప్, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటె శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎంఇఓ

అశ్వారావుపేట టౌన్, జనవరి 7 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025!!26 సంవత్సరానికి గాను బాలికలకు ఏర్పాటు చేసిన కరాటె శిక్షణ తరగతులను మండల విద్యాశాఖ అధికారి పి ప్రసాదరావు ప్రారంభించారు. బుధవారం శిక్షణా తరగతులను ప్రారంభించిన అనంతరం ఎఇఓ మాట్లాడుతూ బాలికల ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ చాలా ముఖ్యమని అన్నారు. కచ్చితంగా బాలికలు కరాటె శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం హరిత, శిక్షకుడు వెంకన్న, ఉపాధ్యాయులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఉసిర్లగూడెంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

అశ్వారావుపేట రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:

మండలంలోని మామిళ్లవారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉసిర్లగూడెం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ వగ్గెల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ వీర్నాల శ్రీను చేతుల మీదగా



బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేస్తుందని అన్నారు. అర్హులైన పతి పేదవాడికి రేషన్ కార్డు. రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500కి సబ్సిడీ గ్యాస్ వంటి అనేక సంక్షమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబిసి అధ్యక్షుడు ఉప్పల రాజశేఖర్, ఐకెపి వివోఏ గ్రామ దీపిక బుజ్జి, అంగన్‌వాడి టీచర్ వరలక్షి ్మ, ఆయా సీతా మహాలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో బయోచార్ తయారీపై శిక్షణ

అశ్వారావుపేట అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త:

స్థానిక వ్యవసాయ కళాశాలలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బయోచార్ తయారీ విధానంపై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిచారు. కళాశాల డీన్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో మహారాష్ట్రకు చెందిన ప్రముఖ బయోచార్ నిపుణులు పరుశరామ్ కైలాస్ రైతులకు, విద్యార్థు లకు బయోచార్ తయారు చేసి దాని వలన కలిగే ఉపయోగాలను శిక్షణ



కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ మాట్లాడుతూ పంట వ్యర్థాలను కాల్చి బయోచార్ తయారు చేయడం వలన కలిగే లాభాలను వివరించారు. డాక్టర్ నాగాంజలి మాట్లాడుతూ బయోచార్ వేసుకోవడం వలన నేల స్వభావాన్ని అభివృద్ధి చేసుకొని తద్వారా ఎక్కువ నీటిని నిలుపుకునే సామర్థ్యాన్ని, సేంద్రియ కర్బనం పెంచడంలో తోడ్పడుతుందని తెలియజేశారు. బయోచార్ వేయడం వలన నేల సారవంతం అవ్వడమే కాకుండా సూక్ష్మజీవులు, మొక్కల పెరుగుదలకు దోహదపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, జంబమ్మ, శ్రీజన్, డిఆర్‌డిఏ పీడీ, అశ్వారావుపేట, దమ్మపేట వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 102 వాహనాలను తనిఖీ చేసిన భాగీష్ మిశ్రా

అశ్వారావుపేట రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:

102 వాహనాలను బుధవారం రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ భాగీష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనాలలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలను చేశారు. సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ గర్భిణీలకు పరిరక్షణలో భాగస్వామ్యం పంచుకోవాలన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 102 జిల్లా కోఆర్డినేటర్ లు సతీష్ కుమార్, మనోహర్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఆయన 102 పైలట్ లను ఆభినందిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.






# దమ్మపేటలో సంక్రాంతి సంబరాలు

దమ్మపేట రూరల్ జనవరి 7 ప్రభాతవార్త :

7 తేదీ శనివారం సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నట్టు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి రామభద్రం తెలిపారు. ఆయన



మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా దమ్మపేట మండలం పరిసర ప్రాంత ప్రజలకు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ గ్రేటర్, లైన్స్ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సిపిఎస్ పాఠశాల వెనుక అత్యం వారి గ్రౌండ్ లో మధ్యాహ్నాం మూడు గంటల నుంచి సంక్రాంతి సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. ఈ సంబరాలలో ఆటలు, పాటలు, నృత్యాలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సంక్రాంతి సంబరాల్లో పాల్గొనవలసిందిగా కోరారు.

# క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ లు పంపిణీ

దమ్మపేట రూరల్ జనవరి 7 ప్రభాత వార్త :

మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రికెట్ పోటీలలో పాల్గొన్న



క్రీడాకారులకు శ్రీరామ్ ఫోటో స్టూడియో అధినేత, కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ సభ్యుడు కూరం నాగేశ్వరరావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 50 టి షర్టులను పంపిణీ చేశారు. క్రికెట్ పోటీలలో విజయం సాధించాలని సర్పంచ్ గురుమూర్తి ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాకా రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకట్రావు, యువ నాయకులు పైడి సాయికుమార్, సోయం ముత్యాలరావు, కమిటీ సభ్యులు వినోద్, బాలు, చరణ్, నర్సి, నవీన్, భరత్, శ్రావణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా కేటీఆర్ ను కలిసిన తాటి

దమ్మపేట రూరల్ జనవరి 7 ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ను అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపు

వైరా రూరల్ డిసెంబర్ 7 (ప్రభాతవార్త)

యూపీఏ ప్రభుత్వ ఆ యూపీఏ ప్రభుత్వ హ యాంలో వామపక్షాల సహకారంతో తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రస్తుత మోడీ బిజెపి ప్రభుత్వం రద్దుచేసి వీబీ జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చిందని పేదలకు హాని చేసే ఈ పథకాన్ని రద్దుకై కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాలని ప్రజలు వ్యవసాయ కార్మికులను సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. వైరా మండలం విప్పలమడక గ్రామంలో రుద్రాక్షల వెంకటాచారి అధ్యక్షతన జరిగిన శాఖ సమావేశంలో భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ విబి రాంజీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజలకు వ్యవసాయ కార్మికులకు ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం పేదల, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న పేద ప్రజల, వ్యవసాయ కార్మికుల, కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు రావాలని ఆయన కోరారు. పేదల వ్యవసాయ కార్మికుల పని భద్రతకు విఘాతం కలిగించే విబి జి రాంజీ 2025 పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి గరిడేపల్లి సుబ్బారావు, వెదుళ్ళ పుల్లయ్య, ముత్తమాల విజయరాజు, మేడ రాంబాబు, గరిడేపల్లి శ్రీనివాసరావు, గరిడేపల్లి పుల్లారావు, సత్తెనపల్లి శివ, వెదుళ్ళ నాగేశ్వరరావు, గరిడేపల్లి అనిల్, మార్క్యాపురం కళావతి, రుద్రాక్షల రవి, వెదుళ్ళ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు



## సైబర్ నేరాలతో పాటు రోడ్డు భద్రతపై విద్యార్థులకు పూర్తి అవగాహన ఉండాలి

### వైరా ఇంచార్జ్ ఏసిపి వసుందర యాదవ్

వైరా టౌన్ జనవరి 7 (ప్రభాతవార్త)

వైరా మండల పరిధిలోని ముసలిమడుగు గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులకుసైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు వైరా పోలీసు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏసిపి మాట్లాడుతూ ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిదంగా నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్పు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని, వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ.. మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి మోసపురిత ఆఫర్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డేటింగ్ యాప్ ప్రమాదాలు, సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాలు, పిల్లల ఆన్లైన్ భద్రత వంటి కీలక సైబర్ ముప్పుల గురించి వివరించారు. సురక్షితమైన డిజిటల్ సాంకేతికతను బాధ్యతాయుతంగా ఉపయోగించడం, సైబర్ నేరాల పట్ల వెంటనే ఫిర్యాదు చేయడంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అదేవిదంగారోడ్డు భద్రతకు సంబంధించి. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడం, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, పాదచారులను గౌరవించడం, ట్రాఫిక్ నిబంధ నలను పాటించడం వంటి అంశాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తమ స్నేహితులకు, కుటుంబ సభ్యులలో అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



## వెనిజువెలాపై అమెరికా దాడులను ఖండించాలి..

### ఆ దేశ అధ్యక్షుడిని వెంటనే విడుదల చేయాలి..

**గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుతో పేదల పొట్ట కొడుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్**

కొణిజర్ల జనవరి 07 (ప్రభాత వార్త)

మండలం కొత్త కాచారం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం తాత నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామ్రాజ్యవాద శక్తిగా వ్యవహరిస్తున్న అమెరికా వెనిజువెలాపై చేస్తున్న ఆర్థిక, రాజకీయ దాడులను తీవ్రంగా ఖండించాలని కోరారు. వెనిజువెల ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న అధ్యక్షుడిని అక్రమంగా నిర్బంధించడం సరికాదని, ఆయన్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని పేర్కొన్నారు. అదేవిధంగా దేశంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, నిధులు తగ్గిస్తూ పేదల పొట్ట కొడుతోందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు జీవనాధారంగా మారిన ఈ సమయంలో, దాన్ని రద్దు చేసే ప్రయత్నాలు తీవ్రంగా ఖండించాల్సి నవని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి, పని దినాలు పెంచి, కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యురాలు తాతా పద్మ, గ్రామ శాఖ కార్యదర్శి కల్యాకలల రామారావు, శాఖ సభ్యులు బండారుపల్లి వెంకటయ్య, బోయినపల్లి నరేష్, కంచర్ల ఏసు, బాలమర్తి కరుణ, మంద నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా?

### అధ్వాన్నంగా మారిన రహదారి మార్గం

కారేపల్లి జనవరి 7 (ప్రభాతవార్త)

రహదారి మార్గంలో లోతైన గుంటలు ఏర్పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్న ప్రేక్షక పాత్ర వహిస్తున్న తీరుకుని దర్పనం! ప్రమాదాలు జరిగితేనే అప్పుడు అధికారులు స్పందిస్తారా అని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి వివరాల్లోకెళ్తేసింగరేణి మండల పరిధిలోని మాదారం రొట్టె మాకు రేవు గ్రామాల మధ్య గల 7 కిలోమీటర్ల రహదారి మార్గం అధ్వానంగా మారింది. రహదారి మార్గంపై కంకర లేచిపోవడంతో పాటు లోతైన గుంటలు ఏర్పడడంతో తరచుగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ప్రధానంగా రొట్టెమ్మకిరేవు గ్రామ సమీపంలో రైల్వే గేటు వద్ద మూలమలుపు మార్గం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో పూర్తిగా కంకర లేచిపోవడంతో పాటు గుంటలు ఏర్పడి ఎదురుగా వాహనం వస్తే తప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈ మార్గం ద్వారా భారీ వాహనాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎర్రమరం తోలకాలు జరగడంతో బీటీ రహదారి పగుళ్లు వచ్చి గుంటలు ఏర్పడ్డాయి. ఇటీవల కాలంలో మాదారం కారేపల్లి రహదారి మార్గం మరమ్మత్తుల పనులు జరుగుతుండడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది . బీటీ రహదారి మార్గం ఇరువైపులా చెట్లు అలుముకుని ప్రయాణించటానికి వీలు లేని దుస్థితి నెలపొంది ద్విచక్ర వాహనా దారులు తరచుగా ప్రమాదాలకు గురికావలసి వస్తుంది ఇటీవల ఈ రహదారి మార్గంలో ఒకరు మృతి చెందిన విషయం విధితమే. రహదారి దుస్థితిని గుర్తించి పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది .






## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు సన్మానం

తల్లాడ, జనవరి 07, (ప్రభాతవార్త)

తల్లాడ మండలంలో అంబేద్కర్ నగర్, గోపాలపేట, లక్ష్మీపురం గ్రామాల



నుండి సర్పంచ్‌లుగా ఎన్నికైన ఎస్సీ సర్పంచ్‌లు మర్లకట్ల ఇందిర, ఇనపనూరి అచ్చమ్మ, తాళ్ళ రాణి, ఉప సర్పంచ్‌లు మర్లకట్ల బాబూరావు, బండి బాల శౌరిలను డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ పెంచాలా సర్పంచ్‌లు పనిచేయాలని కోరారు.

## మల్లవరంలో ఆరోగ్యలక్ష్మి కమిటి సమావేశం

తల్లాడ, జనవరి 07, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ కటికె కిరణ్‌కుమార్ అధ్యక్షతన బుధవారం ఆరోగ్యలక్ష్మి కమిటి



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ సూపర్‌వైజర్ కె. సత్యవతి, ఏసిడిపిఓ నవ్యశ్రీ మాట్లాడుతూ కమిటీ బాధ్యతలు, గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి పరిశుభ్రత, ఆకుకూరల ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం గర్భిణీలకు శీమంత వేడుకలు, పిల్లలకు అక్షరాభ్యాస వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గ్రామ పెద్దలు, కమిటీ మెంబర్లు, అంగన్‌వాడీ టీచర్లు కె. నందిని, టి. సుభాషిణి, ఎం. కళ్యాణి, కె. సత్యవతఇ, టి. నాగేంద్రమ్మ పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో రేగళ్ళ శ్రీను కుర్చీలు స్పాన్సర్స్ చేశారు.

## తల్లాడ సర్పంచ్‌ను సన్మానించిన కేటీఆర్

తల్లాడ, జనవరి 07, (ప్రభాతవార్త)

తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా ఎన్నికైన పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మీరెడ్డి, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు.



జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం వచ్చిన కేటీఆర్ తల్లాడ, అన్నారుగూడెం నుండి విజయం సాధించిన సర్పంచ్‌లను కేటీఆర్‌కు పరిచయం చేసి సన్మానం చేయించారు.

# వేగంగా "కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ" నిర్మాణ పనులు...

## - ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన శ్రీకాంత్ రెడ్డి..

**సత్తుపల్లి జనవరి 7 ప్రభాతవార్త:**





సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో రాష్ట్రఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో అధునాతన టెక్నాలజీతో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు అతివేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీల్లో ఇది నాలుగో ఫ్యాక్టరీగా రైతులకు త్వరలో అందుబాటులోకి తీసుకురావటానికి రాష్ట్రఆయిల్ పెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాలను వేగవంతం చేయటంలో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రవేట్ ఫ్యాక్టరీలకు దీటుగా ఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో అధునాతన టెక్నాలజీతోనిర్మిస్తున్న ఈ పామాయిల్ ఫ్యాక్టరీ తొలుత గంటకు 15 టన్నుల సామర్థంతో ప్రారంభమై 60 టన్నులు సామర్థం పెంచనున్నట్లు ఆయిల్ పేడ్ అధికారులు కృషి చేస్తున్నారు. 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కల్లూరుగూడెం గ్రామంలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ను రాష్ట్ర ప్లాంట్స్ అండ్ ప్రాజెక్ట్ అధికారి ఎన్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ను సిబ్బందిని ఆయన సూచించారు. ఈ ఫ్యాక్టరీలో సివిల్ పనులు 45 కోట్లు మెకానికల్ పనులు 54 కోట్లతో నిర్మాణాలు సాగుతున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం లోడింగ్ ప్లాట్ఫారం మిషనరీ ఫౌండేషన్ లో సివిల్ ఫౌండేషన్ పనులు కొనసాగుతున్నాయని, ఆఫీస్ బిల్డింగు సెక్యూరిటీ బిల్డింగు ప్రోగ్రెస్ లో ఉన్నాయని, జూన్ నెల ఆఖరి కల్లా ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తి అవుతాయని ప్రభాతవార్త కలవుగా శ్రీకాంత్ రెడ్డి వివరించారు. ఫ్యాక్టరీ వరకు దాదాపు మూడు కిలోమీటర్ల వరకు విద్యుత్తు లైన్లో ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 35 వేల ఎకరాల్లో పామాయిల్ రైతులు సాగు చేశారని, 60 వేల టన్నులు జిల్లా నుంచి దిగుబడి వస్తున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సిద్దిపేటలో రాష్ట్ర ఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉందని , కల్లూరుగూడెం లో నిర్మిస్తున్నఫ్యాక్టరీతో రాష్ట్రంలో నాలుగో ఫ్యాక్టరీగా రైతులకు ఆయిల్ పేడ్ ద్వారా అందుబాటులోకి రానుందని ఆయన అన్నారు. ఆయన వెంట ఫ్యాక్టరీ ఇంచార్జ్ పవన్ కుమార్ ఉన్నారు.

# లైన్స్ క్లబ్ వారిచే 200 మందికి అన్నదానం...

## - సత్తుపల్లి లయన్స్ ఆధ్వర్యంలో అంగర్ సర్వీస్..

## - II రోజులపాటు పేదలకు ఉచిత అన్నదానం....

**సత్తుపల్లి జనవరి 7 ప్రభాతవార్త:**



హంగార్ సర్వీస్ లో భాగంగా బుధవారం సత్తుపల్లిలో 200 మంది (మధ్యాహ్న భోజనం ) నిరుపేదలకు అన్నదానం చేశారు. తపాలా శాఖ ఏరియా మేనేజర్ రాజేష్, విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గోగడ రమేష్ మాట్లాడుతూ సత్తుపల్లిలో 11 రోజులు పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు మందపాటి ప్రభాకర్ రెడ్డి ,కొత్తూరు ప్రభాకర్ రావు ,చల్లగుండ్ల అప్పారావు ,తోట రమేష్ ,పెనుగొండ రమేష్ , మందపాటి చెన్నారెడ్డి,ఎస్కె వలి , మిద్దె శ్రీను , గార్లపాటి సత్యనారాయణ , వహీద్ , హైమద్ ,చావా మనోజ్ ,రహమద్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే గంగారంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు...

## - గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోండి

## - ఏ.డి.ఈ ప్రసాద్ బాబు

**సత్తుపల్లి జనవరి7 ప్రభాతవార్త:**



గంగారం గ్రామంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు ను గురువారం ఏర్పాటు చేయటం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏ.డి.ఈ ప్రసాద్ బాబు బుధవారం తెలియజేశారు. గంగారం గ్రామంలో33/11 కె.వి సబ్ స్టేషన్ నందు సిజిఆర్ఎఫ్ 1 చైర్ పర్సన్ వేణుగోపాల చారి ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ కార్యాలయం నందు గురువారం విద్యుత్ వినియోగదారుల కోర్టు ఏర్పాటు చేయుచు న్నామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వినియోగదారులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని చైర్ పర్సన్ తెలిపారు. దీనిలో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజి హెచ్చు తగ్గుదల, డిస్ట్రిబ్యూటర్లో సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసులు పేరు మార్పు, వాడకానిగల అధిక మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు,సర్వీస్ రద్దు, మొదలగు వాటికి సంబంధించిన,విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. కావున టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ వి వేణుగోపాల చారి సెల్ నెంబర్ 871248 131, కే. రమేష్ మెంబర్ టెక్నికల్ 871 2481314,ఎన్ దేవేందర్ నెంబర్ ఫైనాన్స్ 871248 1316 ఎం.రామారావు ఇండిపెండెంట్ నెంబర్ 8712481485 మొదలగు నెంబర్లను సంప్రదించవచ్చని కోరారు. ఈ విద్యుత్ వినియోగదారుల సదస్సు వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు ఈ వినియోగదారుల సదస్సు ను వినియోగించుకొని,లబ్ధి పొందాలని ప్రసాద్ బాబు తెలియజేశారు.

# ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులను సన్మానించిన మహాసభ....



**సత్తుపల్లి జనవరి 7 ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ నెంబర్ల ఎన్నికల్లో ఆర్యవైశ్యుల తరఫున వివిధ పార్టీల మద్దతుతో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు ఆర్యవైశ్య మహాసభ సమావేశంలో వారిని ఘనంగాసన్మానించడం జరిగింది. ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా మహాసభ నూతన కార్యవర్గ ప్రథమసమావేశం ఇటీవల ఖమ్మంలో వాసవి కన్యకాపరమేశ్వర దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి గెలుపొందిన ఆర్యవైశ్య సర్పంచులు ఉపసర్పంచ్ లు వార్డ్ నెంబర్ల లను మహాసభలో ప్రముఖులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. అలాగే ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు దంపతుల ఆశీస్సులతో ఇటీవల సత్తుపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్చార్జిగా నియమితులైన అత్తులూరి పురుషోత్తమరావును ఆర్యవైశ్య మహాసభ ప్రముఖులు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు, గ్రామాల్లో సేవ చేయాలనే బృహత్తర అవకాశాన్ని ప్రజలు కల్పించినందుకు, గ్రామాలు అభివృద్ధి చేస్తూ, ఆర్యవైశ్య పేద కుటుంబ పిల్లలతో పాటు, అన్ని కులాలకు చెందిన పేదవారికి వారు సహాయ సహకారాలు అందించి ప్రజా ప్రతినిధులు మంచి పేరు తెచ్చుకోవాలని పురుషోత్తమరావు కోరారు. తనకు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు తాను బాధ్యతగా సేవ చేస్తూ, ఆర్యవైశ్య పేద కుటుంబాల వారికి ప్రభుత్వ పరంగా ఏ అవకాశం వచ్చినా నా వంతు సహాయ సహకారాలు అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని మహాసభలో ఈ సందర్భంగాపురుషోత్తమరావు తెలిపారు.




# కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ మాత్రమే...

## - కార్మిక సమస్యల పరిష్కరించుకుంటే సమ్మె కైనా సిద్ధం...

## - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల...



**సత్తుపల్లి జనవరి 7 ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడేది సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాత్రమే అని సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం చేయకుంటే సమ్మె కైనా కార్మికులు సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య అన్నారు. సత్తుపల్లిజే వి ఆర్ ఓ సి ఫిట్ మీటింగ్ ధారా భీమయ్య అధ్యక్షతన బుధవారంజరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గుర్తింపు సంఘం గా పనిచేసిన టీబీజీకేఎస్ టిఆర్ఎస్ పార్టీలు సింగరేణి సంస్థను లూటీచేశారని వేలకోట్ల రూపాయలు దారా దత్తం చేసి సింగరేణి కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వలేని పరిస్థితి తీసుకువచ్చారని ఈ విషయంలో గత గుర్తింపు సంఘం నోరు మెదపకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు .సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయటం కోసం కూడా మైన్ సత్తుపల్లిలో అవంతిక ఇంకా అనేక ప్రాంతాల్లో ప్రైవేటు కంపెనీలు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నారని దీని మీద బిజెపి ప్రభుత్వం బొగ్గు శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి నోరు మెదపడం లేదని విమర్శించారు .కార్మిక వర్గ రక్షణ కోసం కార్మిక హక్కుల కాపాడటం కోసం సింగరేణి అనేక పోరాటాలు నిర్వహిస్తుందని ఆనాటి దేవుడు శేషగిరిరావు నుండి విట్టల్ రావు ,కొమరయ్య, మహేంద్ర,భాస్కరరావు ,లాంటి ఎందరో యోధులు సింగరేణి పరిరక్షణ కోసం అనేక రకాల చట్టాలు తెచ్చారని పెన్షన్ స్కీమ్ లాభాల వాటా ఇంకా అనేక రకాల హక్కుల సాధనలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అప్పుడు కార్మికుల పక్షాన పోరాడుతుందని ఆయన వివరించారు. యాజమాన్యం ప్రభుత్వం కార్మికులకు రావలసిన 40 వేల కోట్ల రూపాయలు సింగరేణి ధనాన్ని వెంటనే సింగరేణి సంస్థకు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు . కార్మిక హక్కుల కోసం కార్మికుల సమస్యల మీద సిపిఐ కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు అనేక దఫాలుగా అసెంబ్లీలో కార్మికుల సమస్యలపై మాట్లాడటం జరుగుతుందని కార్మికుల పక్షాన పోరాడుతున్న ఎర్రజెండా సిపిఐ 100 వసంతాల సభ ఖమ్మం లో జనవరి 18 జరుగుతుందని ఈ సభను కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఉపాధ్యక్షులు దారా భీమయ్య అసిస్టెంట్ సెక్రటరీ సూర్యప్రకాష్ ఫిట్ నరసింహారావు సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు ఏఐటీయూసీ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, కాగితం వెంకటేశ్వర్లు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

## - మేనేజర్ జి సురేష్

**పెనుబల్లి, జనవరి 07, ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు పూర్తిస్థాయిలో సద్వినియోగపరచుకోవాలని పెనుబల్లి బ్రాంచ్ మేనేజర్ జి సురేష్ అన్నారు. బుధవారం ఆ శాఖ ఖమ్మం రీజియన్ మేనేజర్ నాబార్డ్ శోదినంతో మండల పరిధిలోని టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో కళాజాల నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ సురేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్షణా బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, రైతుబంధు రుణాలు, ఎడ్యుకేషన్ లోన్, హౌసింగ్ లోన్, వాహన లోన్, గోల్డ్ లోన్, ముద్ర లోన్ మొదలగు బ్యాంక్ అందించే పథకాలు సేవలు బ్యాంకు పరిధిలోని గ్రామీణ ప్రజలు రైతులు వినియోగదారులు సద్వినియోగ పరుచుకోవాలి అన్నారు. పైన సూచించిన పథకాలు వివరాలు అందుబాటులో బ్యాంకులో తెలుసుకోవచ్చు అన్నారు. విభూతి బ్రదర్స్ కళాజాత నిర్వహించగా గ్రామంలోని డ్వాక్రా మహిళలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఎట్టకేలకు పి.హెచ్.సి చెరువుమాదారం తరలింపు

### చెరువుమాధారంలో వైద్య సేవలు ప్రారంభం

*నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:*

ఎట్టకేలకు నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువుమాధారం గ్రామానికి తరలించారు. బుధవారం నుంచి చెరువుమాదారం పీ.హెచ్.సి లో వైద్య సేవలు ప్రారంభించారు. నేలకొండపల్లి నందు సీ.హెచ్.సి, పి. హెచ్.సి లు ఒకే ఆవరణలో ఉన్న వాటిని కేవలం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను చెరువుమాధారంకు తరలించాలని గతంలో కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వివిధ కారణాల వలన తరలింపు కొంత జాప్యం జరిగింది. కాగా, మంగళవారం జిల్లా కలెక్టర్ వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. బుధవారం నుంచి చెరువుమాధారంలో వైద్య సేవలు ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో స్థానిక వైద్యులు, సిబ్బంది హాస్పిటల్ సామాగ్రిని తీసుకెళ్లి చెరువు మాదారంలో వైద్య సేవలు ప్రారంభించారు. ఈ పి.హెచ్.సి పరిధిలో చెరువుమాధారం, పైనంపల్లి, మంగాపురం, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, బుద్దారం ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. ప్రస్తుతం 19 మంది వైద్యులు, సిబ్బంది చెరువుమాధారం పై. హెచ్.సి కి తరలివెళ్లారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఇక నుంచి చెరువుమాధారంలో వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. త్వరలోనే అధునాతన సౌకర్యాలతో మరిన్ని సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాగమణి, డాక్టర్. సన, డాక్టర్ శ్రీకాంత్, సిహెచ్ఐ శాంతి రాణి, సూపర్వైజర్లు వీరన్న, చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్, ఫార్మసిస్టు, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్

*నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావుడిమాండ్ చేశారు. ఈ నెల 10వ తేదీన సూర్యాపేటలో జరుగునున్న మహాసభ విజయవంతం కోరుతూ ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బుధవారం జరిగిన ప్రచారం కార్యక్రమంలో మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రభుత్వం ఇస్తానన్న హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు, నాలుగు గదుల ఇంటిని నిర్మించాలని కోరారు. రూ.30 వేల గౌరవ వేతనంను చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధన కోసం ఉద్యమ భవిష్యత్తు కార్యచరణను రూపొందించేందుకు10 వ తేదిన సూర్యాపేట లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వడ్డే జగన్, వెంకటేశ్వర్లు, తీగ రాములు, వెంకటేశ్వర్లు, కాకామాను మల్లిఖార్జునరావు, అంబటి వెంకటేశ్వర్లు, రామనాథం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ పర్యటనలో వైసీపీ జెండాలు..

### ఖమ్మం పర్యటనలో ఆసక్తికర సీన్‌జై జగన్ నినాదాలు..

### వైసీపీ జెండాలుచర్చనీయాంశంగా మారిన సీన్

### ఆసక్తికరంగా జిల్లా రాజకీయాలు..

### హోరెత్తిన జై జగన్ నినాదాలు

*కూసుమంచి, జనవరి 7 (ప్రభాతవార్త) :*

ఖమ్మం జిల్లాలో బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఆయన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫొటోలు, వైసీపీ జెండాలు కనిపించడం ఆసక్తికరంగా మారింది. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు ఖీజై జగన్.. జై కేటీఆర్ఖీ అంటూ నినాదాలు చేశారు. ఇటీవల జగన్ పుట్టినరోజు వేడుకల్లో కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు కనిపించడంతో రెండు పార్టీల సాన్నిహిత్యం మరోసారి చర్చనీయాంశమైంది. కేటీఆర్ పర్యటనలో ఖీజై జగన్ఖీ అంటూ నినాదాలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం, నాయకన్‌గూడెం వద్ద పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అయితే ఈ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ ఫొటోతో పాటు వైసీపీ జెండాలు దర్శనం ఇవ్వడం కలకలం రేపింది. కేటీఆర్ ర్యాలీలో వైసీపీ పార్టీ కార్యకర్తలు, వైఎస్ జగన్ అభిమానులు పాల్గొన్నారు. వారంతా వైసీపీ జెండాలు చేతబట్టి...ఖీజై జగన్... జై కేటీఆర్ఖీ అంటూ నినాదాలు చేశారు. ఈ పర్యటన ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ఖమ్మం పర్యటనలో భాగంగా..నాయకన్‌గూడెం గ్రామానికి చేరుకున్న కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆ గ్రామంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఉన్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నాయకన్‌గూడెం నుంచి ఖమ్మం వరకు బైక్‌ల మీద ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించిన సర్పంచులు, వార్డు మెంబర్లు, ఉప సర్పంచులను కలిసి వారిని అభినందించారు. నాయకన్ గూడెం వద్ద స్వాగతం పలికిన వారిలో మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, జిల్లా నాయకులు ఇంటూరి శేఖర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పీఎస్బీ ద్రావణం వాడకంపై అవగాహన అవసరం

### వ్యవసాయాధికారిణి రామడుగు వాణి

*కూసుమంచి, జనవరి7 (ప్రభాతవార్త) :*

పీఎస్బీ ద్రావణం వాడకంపట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. కూసుమంచి మండలంలోని రావిచెట్టు తండా గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై నారు కట్టలు పీఎస్ బీ ద్రావణంలో ముంచే పద్ధతి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాస్వరం కరిగించే బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా, ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అని, తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పీఎస్బీ ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటర్ పీఎస్బీ ద్రావణాన్ని లేదా ఒక కేజీ పీఎస్ బీ పొడిని కలిపి చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జాని, రైతులు పాల్గొన్నారు.



## కేటీఆర్ ను కలిసిన మహేష్, మైబెల్లి

*ఏదులాపురం మునిసిపాలిటీ ప్రబాతవార్త*

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను రూరల్ మండల బీఆర్ఎస్ నాయకులు బుర్ర మహేష్, బై మైబెల్లి సాహెబ్లు కలిశారు. కేటీఆర్ ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా పాలేరు వద్ద ఆగిన కేటీఆర్ ను పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి తో కలిసి కేటీఆర్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుర్ర మహేష్ ను కందాల ఉపేంద్రరెడ్డి కేటీఆర్ కు ప్రత్యేకంగా పరిచయం చేసారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారితో మాట్లాడారు. రానున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని, పంచాయతీ ఎన్నికల మాదిరిగా ఫలితాలు రావాలని చూసించారు. అంతే కాకుండా అధికార పార్టీ లోపాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకు వేళ్లే విధంగా పని చేయాలన్నారు. పార్టీ ప్రతిష్టతను కాపాడాలని, ఆ విధంగా పని చేసిన వారికే పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుంది అని హామీ ఇచ్చారు .



## ఎన్.ఎస్.ఎస్ వైద్య శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి జనవరి 7 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో బుధవారం బోదులబండ గ్రామం నందు నిర్వహించిన వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. శీతాకాల ఎన్.ఎస్.ఎస్ శిభిరం క్యాంపు కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మూడవ రోజు ఏర్పాటు చేసిన వైద్య శిభిరంను బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున ప్రారంభించారు. ఈ వైద్య శిభిరంలో ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ గీత, డాక్టర్ బిందు, వైద్య సిబ్బంది పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. వెంకటేశ్వర్లు, జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాసరావు అధ్యాపకులు బి. నాగేశ్వరరావు, జె. వెంకన్న, ఏసోబు, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి

## జూమ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం, జనవరి 7 ప్రభాతవార్త:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఐడిఓసి లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారుల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు లఘు చిత్రాలను రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు, వాహనదారులకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే గుర్తించి పూడ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారులపై గుంతలను పూడ్చే బాధ్యత సంబంధిత ప్రతి శాఖకూ ఉందని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఇందుకు అనుగుణంగా బ్లాక్ స్పాట్ల మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

కొత్తగూడెం పట్టణంలో రైల్వే స్టేషన్ పరిసరాలు లక్ష్మీదేవిపల్లి మోర్ సూపర్ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని ఫుట్‌పాత్‌ల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను అనువైన ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తగిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను మరమ్మత్తులు చేసి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం జైలు శిక్షలు విధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.




## రైతు మేళాలో జిల్లా రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుల అభివృద్ధి లక్ష్యంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాజమాన్య నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతు మేళా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైతు మేళా జనవరి 9 న అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ యంత్రాలు, వివిధ పంటల్లో మెరుగైన సాగు పద్ధతులు, సహజ వ్యవసాయం, శాస్త్రీయ పద్ధతులతో ముళ్ళిముడి సాగు వంటి అంశాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను స్వీకరించి, ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఈ రైతు మేళా ద్వారా రైతులకు అవసరమైన సమగ్ర సమాచారం ఒకే వేదికపై అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కావున జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతు మేళాలో రైతులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులుపెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

# పవర్ పోయినా పొగరుపోలేదు!





## 2018లో తుమ్మల ఓటమి కోరింది నువ్వే కదా?

## ఖమ్మం అభివృద్ధి తుమ్మల బ్రాండ్

## నోరు జారితే గట్టి రాజకీయ ప్రతిఘటన తప్పదు

## పవర్ పోయినా పొగరు పోలేదు!

**ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త :** ఖమ్మం వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అధికార లేమి వల్ల వచ్చిన రాజకీయ ఆవేదనకు పరాకాష్ఠగా మారాయని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. బీఆర్ఎస్ సర్పంచ్‌ల సన్మాన సభ పేరుతో ఏర్పాటు చేసిన వేదిక వ్యక్తిగత దూషణలు, రాజకీయ అక్కసుకు అడ్డాగా మారిందని ఆరోపించారు. ఓటమి తర్వాత కూడా కేటీఆర్‌లో అహంకారం తగ్గలేదని విమర్శించారు. నీ తండ్రికే తెలుసు తుమ్మల అంటే ఏమిటో! నాలుగు దశాబ్దాల ప్రజాసేవ, అవినీతి రహిత పాలనకు చిరునామాగా నిలిచిన తుమ్మల నాగేశ్వరరావు విలువ కేసీఆర్‌కే తెలుసని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. ఓటమి తర్వాత కూడా ఆయన్ను పిలిచి మంత్రిగా చేసిన చరిత్ర మరిచిపోయారా అంటూ కేటీఆర్‌ను నిలదీసింది. తుమ్మల లేకుంటే బీఆర్ఎస్ రాజకీయంగా నిలబడలేదన్న నిజం మీకే తెలియదా అని ప్రశ్నించింది. 2018లో తుమ్మల ఓటమి కోరింది నువ్వే కాదా? 2018 ఎన్నికల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఓడించమని పార్టీ నేతలకు చెప్పింది కేటీఆర్ కాదా అని కాంగ్రెస్ ప్రశ్నించింది. కన్నతల్లి లాంటి పార్టీకే ద్రోహం చేసిన చరిత్ర ఎవరిదని నిలదీసింది. రాజకీయ అనుభవం, పాలనా సామర్థ్యం లేని వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఖమ్మం అభివృద్ధికి తుమ్మలే బ్రాండ్! సీతారామ, పాలేరు ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, ఆయిల్ ఫామ్ విస్తరణ, పామాయిల్ ఫ్యాక్టరీ, ఖమ్మం నగర అభివృద్ధి!! ఇవన్నీ తుమ్మల గారి నాయకత్వంలోనే జరిగాయని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఇవన్నీ ప్రజాధనంతో చేసిన అభివృద్ధి పనులేనని, కేటీఆర్ జేబు ఖర్చులతో కాదని తీవ్రంగా ఎద్దేవా చేసింది. అభివృద్ధి అంటే తుమ్మల.. తుమ్మల అంటే అభివృద్ధి అన్నది ఖమ్మం ప్రజలకు తెలుసని పేర్కొంది. భజన సభలా మారిన సన్మాన వేదిక ఖమ్మంలో జరిగిన కార్యక్రమం సర్పంచ్‌ల సన్మాన సభలా కాకుండా, కొందరు కార్పొరేట్ మిత్రుల భజన సభలా మారిందని కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది.

ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన వేదికలో వ్యక్తిగత దూషణలు చేయడం బీఆర్ఎస్ రాజకీయ పతనానికి నిదర్శనమని వ్యాఖ్యానించింది. నోరు జారితే గట్టి రాజకీయ ప్రతిఘట! తుమ్మల గారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాజకీయంగా గట్టి ప్రతిఘటన తప్పదని కాంగ్రెస్ హెచ్చరించింది. ప్రజల మద్దతుతో నిలిచిన నాయకుడిపై అహంకార వ్యాఖ్యలు చేస్తే ప్రజాస్వామ్య మార్గంలోనే తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేసింది. వ్యక్తిగత విమర్శలు మానేసి అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడాలని కేటీఆర్‌కు హితవు పలికింది. కేటీఆర్ వ్యాఖ్యలపై నగర మేయర్ పోనుకొల్లు నీరజ, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ చౌదరి, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కమర్తపు మురళి ప్రకటన విడుదల చేశారు

## జనవరి 18న ఖమ్మం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 7:**



ఈనెల జనవరి18న ఖమ్మం పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సిపిఐ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. బుధవారం జూలూరుపాడు మండల కేంద్రానికి చేరుకున్న సిపిఐ ప్రచార జాతకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుండటంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశాన్ని దోచుకుంటున్న ఆదానీ, అంబానీలతో పాటు కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను సమీకరించి పోరాటాల్లో సిపిఐ పార్టీ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో 5 లక్షల మందితో జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు, సారెడ్డి పుల్లారెడ్డి, రేసు ఎల్లయ్య, మున్నా లక్షిృ కుమారి, వేల్పుల మల్లికార్జున్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి నూతన శుభాకాంక్షలు తెలిపిన మహిళా నేత

కారేపల్లి జనవరి 7 ప్రభాతవార్త

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సింగరేణి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ మహిళా కాంగ్రెస్ నేత మాజీ ఎంపీపీ పగడాల మంజుల బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం నివాసంలో ఆయనకు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, నూతన సంవత్సరంలో ప్రజా ప్రభుత్వం చేపట్టబోయే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమై రైతులకు మహర్దశ పట్టాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు.



# మైనార్టీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

కారేపల్లి : జనవరి 7 ప్రభాతవార్త

సింగరేణి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ప్రిన్సిపాల్ ధారా సావిత్రి బుధవారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఐదవ తరగతిలో 80 సీట్లకుగాను 60 మైనార్టీలకు, 20 ఇతరులకు, ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, బైపీసీలలో గ్రూప్కు 80 సీట్లకుగాను 60 మైనార్టీలకు, 20 ఇతరులకు కేటాయించారు. అదేవిధంగా 6,7,8,9,10 తరగతి తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను మొదటగా మైనార్టీలకు ప్రాధాన్యతనిస్తూ ఇతరులకు అవకాశం కల్పించబడును. అన్నారు. ప్రవేశాల కొరకు విద్యార్థులు నేరుగా పాఠశాల/కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలి. పూర్తి వివరాలకు ప్రిన్సిపల్:9704770360, పాఠశాల 7995057902 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# పంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలనిపెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

## సర్పంచుకు గ్రామస్తులు వినతి

కారేపల్లి జనవరి 7 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలో ప్రజలకు మౌలిక వసతులు తో పాటు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు అప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణను కోరారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా గ్రామ సర్పంచిగా ఎన్నికైన దండు ప్రవీణను గ్రామస్తులు పులసం భద్రం పులసం బాలకృష్ణ పలువురు బుధవారం పంచాయతీ కార్యాలయంలో కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ కు విన్నవిస్తూ అప్పాయిగూడెం నుండి చెరువు కట్ట ద్వారా రైతులకు వ్యవసాయ పనులు చేసుకునేందుకు రహదారి సౌకర్యం బాగాలేదని వాటికి నిధులు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. అదేవిధంగా పంచాయతీలో డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వరద నీరు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి పి భద్రం పి బాలకృష్ణ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

## పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేసి సర్పంచ్ బుల్లి హరి నాయక్,ఉప సర్పంచ్ నాగమణి

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ పి.లక్ష్మి

కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ను పండుగ వాతావరణం లో బుధవారం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాన్ని శోభాయమానంగా తీర్చిదిద్ది మామిడి తోరణాలను ఏర్పాటు చేసి కోలాహలంగా పండుగ వాతావరణం లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, ఉప





సర్పంచ్ అజ్మీర నాగమణి, కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఆర్. నరసింహ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన యూనిఫామ్ ను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, తల్లులు ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషక విలువలు కలిగిన పౌష్టిక ఆహార పదార్థాలు తీసుకోవడం ఆరోగ్య దాయకం అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రం లో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రం నిర్వహణ, పౌష్టికాహారం పంపిణీ, పిల్లలు, తల్లులు, గర్భిణీల హాజరు, సిబ్బంది పనితీరును, ఐసిడిఎస్ సేవల అమలును అడిగి తెలుసుకుని వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, వార్డు సభ్యులు జల్లి జ్యోతి రాములు, బాదావత్ వసంత, గ్రామ పెద్దలు చిప్పలపల్లి పుల్లయ్య, బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

# 9న కామేపల్లిలో ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

## ఎంపీడీవో రవీందర్, ఏపీవో శ్రీరాణి

కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఈజీఎస్ ) కామేపల్లి మండల 16వ,విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను ఈనెల 9న ఉదయం 10 గంటలకు కామేపల్లి రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి బుధవారం తెలిపారు. 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం 22 డిసెంబర్ 2025 నుండి 8 జనవరి 2026 వరకు నిర్వహించిన తనిఖీ తుది నివేదికను ప్రజా వేదికలో సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రజా వేదికలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొనాలని వారు కోరారు.



# గోవింద్రాల బంజరలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

యువతలో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు సంక్రాంతి పండుగ సందర్భంగా కామేపల్లి మండలం గోవింద్రాల బంజర గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి బ్యాడ్మింటన్(షటిల్) పోటీలు నిర్వహించను



న్నారు. గోవింద్రాల బంజర యూత్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయని యూత్ సభ్యులు షేక్ ఇమ్రాన్, సయ్యద్ అన్వర్, షేక్ ఆజాద్ బుధవారం తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఈ నెల 12, 13, 14 తేదీల్లో మ్యాచ్లు జరుగుతాయని అన్నారు. ఈ పోటీల్లో సింగిల్స్, డబుల్స్ వేర్వేరుగా నిర్వహిస్తామని, డబుల్స్లో విన్నర్కు రూ.7116, రన్నరప్కు రూ.5116, అలాగే సింగిల్స్లో విన్నర్కు రూ.5116, రన్నరప్కు రూ.3116 అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే టోర్నీలో పాల్గొనే ప్రతి ప్లేయర్కు పేరు, నంబర్తో కూడిన జెర్సీ ఉచితంగా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. విజేతలకు ప్రైజ్మనీతో పాటు ట్రోఫీ, సన్మానం కూడా చేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు 9963656 824,7893429259 నంబర్ లకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# పి ఎం జె జె బి వై పథకం కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన( పి ఎం జె జె బి వై ) పథకం కింద లబ్ధిదారులకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు కామేపల్లి బ్రాంచ్ లో బుధవారం బ్రాంచ్ మేనేజర్ జి.మనోజ్, భద్రాచలం రీజినల్ ఆఫీస్ అడ్మిన్ టి.బాబురావు, సి ఎఫ్ ఎల్ కోఆర్డినేటర్ జి.కుమార్ చెక్కులు పంపిణీ




చేశారు. నలుగురు నామినీలకు రెండు లక్షల రూపాయలు చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు పొందిన వారిలో శ్రీరామ్ నగర్ తండాకు చెందిన వాంకుడోత్ సక్రు, కొప్పెన్ బంజర కు చెందిన కుంజా శోభారాణి, మర్రిగూడెం కు చెందిన వనపర్తి వెంకటేశ్వర్లు, జాస్తిపల్లి గ్రామానికి చెందిన కొత్రాల రాణి ఉన్నారు. అనంతరం మేనేజర్ మనోజ్ బ్యాంకు ద్వారా అందజేస్తున్న సేవలను వివరించారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పై అవగాహన కల్పించారు. జీవన జ్యోతి భీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, ఖాతాదారులు, రైతులు, బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు





# బిసి సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలి

## రాజ్యాధికారం పార్టీ మండల అధ్యక్షుడు యడవల్లి హుస్సేన్ గౌడ్ డిమాండ్

*నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:*

బిసి సబ్ ప్లాన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికారం పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు యడవల్లి హుస్సేన్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎంఎల్‌సీ తీన్మార్ మల్లన్న, జిల్లా ఇంచార్జి నర్సయ్య గౌడ్ ఆదేశాల మేరకు బ ం ద ్ ఎా ం ్ ం నేలకొండపల్లి మండల తహసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు కు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికారం పార్టీజిల్లా అధ్యక్షులు చీమళదారి విశ్వనాధ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా అధికార ప్రతినిధి ఎస్. సోమన్న, ఉపాధ్యక్షులు కొండేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్యను పరామర్శించిన కేటీఆర్

*నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:*

మాతృ వియోగానికి గురైన నేలకొండపల్లి మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్యను బుధవారం ముజ్జుగూడెం గ్రామం లోని ఆయన నివాసంకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సందర్శించి పరామర్శించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాతృమూర్తి ఉన్నం అచ్చమ్మ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం పర్యటన ముగించుకుని నేరుగా ముజ్జుగూడెం గ్రామంను



సందర్శించారు. మృతురాలు ఉన్నం అచ్చమ్మ చిత్రపటంకు కేటీఆర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అచ్చమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు. మృతురాలు అచ్చమ్మ కుమారుడు ఉన్నం బ్రహ్మయ్య, వారి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ఉన్నం బ్రహ్మయ్యను ఆయన కుటుంబ సభ్యులను కేటీఆర్ ఓదార్చారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ ఆజయ్ కుమార్, పాలేరు, సత్తుపల్లి మాజీ మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, జిల్లా, మండల బి.ఆర్.ఎస్. నాయకులు మరికంటి ధనలక్ష్మి మ్మ, నాగుబండి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కోటి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ,కోటి సైదారెడ్డి, కుండా శ్రీనివాసరావు, ఎండి వాజిద్, షేక్. హుస్సేన్, శీలం వెంకటలక్ష్మి మ్మ, అనగాని నర్సింహారావు, వెన్నబోయిన శ్రీను, గొలుసు రవి, బొడ్డు వసంత, దండా రంగయ్య, జటంగి వెంకటేశ్వర్లు, భువనగిరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద్రాలలో పశు సంతానోత్పత్తి శిబిరం

## ఆడ దూడల సెమెన్‌పై రైతులకు అవగాహన

*కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామం లో బుధవారం పశువుల సంతానోత్పత్తి శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



విచ్చేసిన సర్పంచ్ బానోత్ కమల దేవయ్య శిబిరాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.నాగులు మాట్లాడు తూ పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభు త్వం ప్రవేశపెట్టిన అత్యాధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా కేవలం ఆడ దూడలు మాత్రమే జన్మించే లా చేసే ఖిసెక్స్‌డ్ సెమెన్ఖివినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ పద్ధతి ద్వారా పాడి పశువుల సంఖ్య పెరి గి, రైతులకు అధిక లాభాలు వస్తాయని అన్నారు. అనంతరం పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందు లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ మిత్ర సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, గోపాల్ మిత్ర లక్ష్మ య్య, గ్రామ పాడి రైతులు క్రిష్ణ, లక్ష్మి మ్మ నారాయణ, బావుసింగ్ రైతులు పాల్గొన్నారు.

# జోగ్గూడెం లో దోజర్ తో రహదారి కి ఇరు వైపులా పిచ్చి మొక్కలు తొలగింపు

## ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

*కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలోసర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్, ఉప సర్పంచ్ అనిత గణేష్, పంచాయతీ కార్య దర్శి వత్సవాయి రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం దోజర్ తో ప్రధాన రహదారి కి



ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, చెత్త,చెదారమును తొలగించి శుభ్రపరిచారు. ముమ్మరంగా పారిశుద్ధ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ పారిశుద్ధ్యమే ప్రగతికి సోపానం అన్నారు. ఆరోగ్యమే మహాభా గ్యం అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. పంచాయితీ సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిం చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జరపల ఉదయ్, బాలకృష్ణ, పంచాయతీ సిబ్బంది జర్పల హేమ్లా, తిలక్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురం కాలనీలో తీరిన మంచినీటి కష్టాలు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణపురం కాలనీ ప్రజల ఏళ్ల తరబడి నిరీక్షణకు తెరపడిరది. కాలనీలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తూ పంచాయతీ పాలకవర్గం కొత్త పైప్కులెన్ పనులను పూర్తి చేసి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చింది. గత కొంతకాలంగా నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న స్థానికుల విజ్ఞప్తి మేరకు సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన జేసీబీతో పైప్కులెన్ పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ ఆకుల శ్రీను, కాంగ్రెస్ నాయకులు పరిటాల సందీప్ కుమార్ మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలను తీర్చడమే తమ మొదటి ప్రాధాన్యతని, కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం సంతోషంగా ఉందని తెలిపారు. నీటి సరఫరా పునరుద్ధరణ పట్ల కాలనీ మహిళలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# సింగరేణి ప్రభావిత గ్రామా అభివృధి కి నిధులు కేటాయించాలని వినతి...

*కారేపల్లి జనవరి 7 ప్రభాతవా*

స్తింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ హీరలాల్ సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ కృష్ణయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. అనంతరం



సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృధి గురించి మాట్లాడుతూ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ అభివృద్ధికి సీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్, సోలార్ లైట్ ల ను మంజూరు చేయాలని కోరారు. ,అలాగే గ్రామ దేవాలయల అభివృద్ధికి పాత పైపులు, రేకులు ఇవ్వవలసిందిగా అలాగే సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి నిధులనుండి మంజూరుచేయవలసిందిగా వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, గూగులోత్ బాబు, వార్డు సభ్యులు వాంకుడోత్ గాంధీ, జర్నలిస్ట్ ధరావత్ కళ్యాణ్, బానోత్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే పురం పంచాయతీ నూతన పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించిన హెచ్‌ఎం రత్న కిరణ్

*కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఆర్కే పురం పం చాయతీ నూతన పాలకవర్గాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.రత్న కిరణ్ ఆధ్వర్యంలో



ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రామకృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ ఏ.బన్సీ, వార్డు సభ్యులు భాగం రంగారావు తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి మ్మ, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పాఠశాల సి బ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పా ల్గొన్నారు. కాగా పాలక వర్గ సభ్యులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నం దుకు హెచ్‌ఎం రత్న కిరణ్, ఉపాధ్యాయురాలు సుశీల, గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు వేమన పద్య పోటీలు నిర్వహణ

*అశ్వారావుపేట రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:*

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వేమన ఫౌండేషన్ అనంతపురం వారి ఆధ్వర్యంలో బుధవారం వేమన శతక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన పాఠశాల ప్రధానోపాధ్యయురాలు పరుచూరి హరిత మాట్లాడుతూ శతక పద్యాల ద్వారా సమాజపోకడలు, నైతిక విలువలను గ్రహించవచ్చునని ప్రతి విద్యార్థి ఈ పద్యాలను అవగాహన చేసుకొని సమాజంలో ఎలా మెలగాలో తెలుసుకోవాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులంతా పోటీతత్వంతో పద్యాలను ఆలపించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వేమన ఫౌండేషన్ ద్వారా ఈనెల 19వ తేదీన జరిగే వేమన జయంతి వేడుకలలో బహుమతులను అందచేస్తామని హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విజయవంతమైన డిడియన్ అర్చక చైతన్య సధస్సు

ఏదులాపురం మున్సి పాలిటి, ప్రభాతవార్త:







ఖమ్మం నగరంలో ఖమ్మం భద్రాద్రి జిల్లాల దూప దీప నైవేద్య అర్చక చెతన్య సదస్సు విజయవంతం మైనదని ఖమ్మం జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవాచార్యులు కోశాధికారి అన్నావజ్జల ప్రసాద్ శర్మ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పురాణం కిరణ్ కుమార్ శర్మ కార్యదర్శి సంతోష్ చారి కోశాధికారి కౌతా ప్రసాద్ శర్మ సంయుక్తగా ప్రకటన విడుదల చేసినారు.ఉమ్మడి జిల్లాలోని మారుమూల గ్రామిణ ప్రాంతాలలో డి డి యన్ పథకం ద్వారా అర్చకత్వం నిర్వహిస్తున్న నాలుగువందలకు పైగా అర్చకులు హాజరైనారు.ఈ సదస్సుకు సభాధ్యక్షులు గా అన్నవజ్జల ప్రసాద్ శర్మ అధ్యక్షత వహిస్తూ అర్చకులందరు సమైక్యంగా ఉంటేనే అర్చకుల సమస్యలు వేతన పెరుగుదల, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు లాంటి అర్చక ప్రయోజనాలు సాధించకలుగుతామని,తెలంగాణ ప్రభుత్వం ,తెలంగాణా రాష్ట్రం సుసంపన్నంగా ,సుభిక్షంగా ఉంచేవిధంగా దేవాలయాలలో అర్చన చేయాలని అర్చకులకు సూచన చేశారు. సభకు విశిష్ఠ అతిధిగా డి డి యన్ రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవాశర్మ హాజరై అర్చకులను చెతన్య పరిచారు.నేటికాలంలో ప్రభుత్వం అందించే గౌరవ వేతనం మరియు పడితరం సరిపోవడం లేదని అర్చకులకు 25,000/ రూ వేతనం 10,000/రూ పడితరం అందించాలి అని సదస్సు నుండి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు . అర్చకులకు ప్రభుత్వ ఆరోగ్య పథకం వర్తింప చేయాలి అని, డి డి యన్ అర్చకులకు ఉద్యోగ భద్రత కలిపించాలి అని 12 డిమాండ్ల పై అర్చకలను చైతన్య పరిచి డిమాండ్ల పై ఆమోదం పొందినారు.ఉమ్మడి జిల్లా సంఘాల ఆహ్వానాన్ని మన్నించి సభకు ముఖ్య అతిధులుగా తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ యరగట్ల హనుమంత రావు, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బైరి హరినాద్ బాబు,మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బండారు నరసింహారావు, పాలేరు నియోజక వర్గ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, టీఎన్జీఓ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు హాజరై అర్చకులను ఉద్దేశించి ప్రసంగించారు .అర్చకుల కోరికలు సామాన్య మైనవని మా వంతుగా జిల్లా మంత్రివర్యులకు డీడీఎన్ అర్చకుల సమస్యల వివరించి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని సభా ముఖంగా తెలియజేశారు . అనంతరం జిల్లా సంఘం ముఖ్య అతిదులను శాలువాలతో సత్కరించి అశ్వి ర్వచనం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సంఘం కోశాధికారి నందనం హరికిషన్ శర్మ,రాష్ట్ర సంఘం మహిళా కన్వినర్ విశాలాక్షి,రాష్ట్రసంఘం కార్యవర్గ సభ్యులు పేమ్మరాజు అచ్యుతరామారావు , పరిపూర్ణ చారి, శ్రీధర్ శర్మ, సంగమేశ్వర ప్రసాద్,సురేష్ శర్మ, సుందర్ కుమార్ చార్యులు, ఉదయ్ శర్మ, రామకృష్ణ శాస్త్రీ, భార్గవాచార్యులు ప్రసాద్ శర్మ సుమన్ శర్మ సాదునాయక్, బిచ్చునాయక్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులను మరియు సమావేశానికి సహకరించిన దాతలను శాలవా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసినారు.అనతరం ఖమ్మం జిల్లా అర్చక సంఘం క్యాలండర్ ఆవిష్కరించి 12డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అర్చకులు ర్యాలీగా వెళ్లి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనీదీప్ దూరిశెట్టి గారికి అందించారు. హాజరైన అర్చకులకు సంఘం తరుపున అధ్యక్ష , కార్యదర్శులు ధన్యవాదములు తెలియచేసినారు

# జిల్లాలో క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

**ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన వరంగల్ జిల్లారన్నర్స్ గా నిలిచిన హైదరాబాద్ జిల్లా**

వరంగల్ సిటి జనవరి7 ప్రభాతవార్త

వరంగల్ నగరంలోని ఓ సిటీ లక్ష్మీ ముపురం లోని ఇండోర్ స్టేడియం లో అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూడో పోటీల నిర్వహించారు.వరంగల్ జిల్లా అండర్ 19 కార్యదర్శి ఇన్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన క్రీడా కార్యక్రమం లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ వరంగల్ చైర్మన్ బొమ్మినేని రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.జూడో క్రీడ శారీరక దృఢత్వం మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.ఒలంపిక్ గుర్తింపు పొందిన క్రీడలు కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, జూడో వంటి క్రీడల తో ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలలభిస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు జీవితాన్ని మార్చే గొప్ప అవకాశమని అభిప్రాయపడ్డారు.గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు క్రీడలు కోసం అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.వరంగల్ జిల్లాలో పూర్తిస్థాయి స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలనే ఆశాభావం వ్యక్తం చేశారు.కొన్ని న్యాయపరమైన సాంకేతిక సమస్యలు పరిష్కారమైన వెంటనే వార్షిక బడ్జెట్ లో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఛాంబర్ అధ్యక్షులు స్పష్టం చేశారు.అనంతరం ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన వరంగల్ జిల్లా క్రీడాకారులకు ఛాంపియన్షిప్ బహుమతులు, క్రీడాకారులకు బంగారు, రజితం,కాంస్య పథకం మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి న్యూఢిల్లీ !! తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు కైలాష్ యాదవ్,వరంగల్ జిల్లా క్రీడా మండలి అధికారి అనిల్ కుమార్,మాజీ అండర్ 19 కార్యదర్శులు డాక్టర్ కోట సతీష్,డాక్టర్ గోపి,టోర్నమెంట్ అబ్జర్వర్లు రామయ్య,అనిత,పి ఇ టి అసోసియేషన్ అధ్యక్షులు ఏ. ప్రభాకర్ రెడ్డి,కార్యదర్శి రఘువీర్,వ్యాయామ ఉపాధ్యాయులు పద్మావతి తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం,సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ మాషూక్ఎరబ్బాని 470వ దర్గా ఉత్సవాలు

వరంగల్ సిటి జనవరి7 ప్రభాతవార్త



వరంగల్ నగరంలో ఈ నెల 11,12,13 తేదీల్లో కరీమాబాద్ ప్రాంతంలో హజరత్ మాషూక్ఎరబ్బాని 470వ దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి నవీద్ బాబా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాషూక్ఎరబ్బాని దర్గాలో ఉత్సవాల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.అనంతరంనవీద్ బాబా మాట్లాడుతూ జనవరి 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు దర్గా పీఠాధిపతి నివాసంలో ఫాతిమాతో ఉరుఫ్ ఉత్సవాలు ప్రారంభమవుతాయి.12వ తేదీన రాత్రి 9 గంటలకు సందల్ సాని మరియు ప్రత్యేక వేడుకలు నిర్వహించనున్నారు.13వ తేదీన ఖురాన్ పఠనం అనంతరం హజ్రత్ సయ్యద్ షా హైదర్ ఇల్లాలుద్దీన్ ఖాద్రి జిలానీకి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.ఈ ఉత్సవాలకు దేశ నలుమూలల నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని ఆయన తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖలతో పాటు జిల్లా అధికారులు సమన్వయంతో అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హజరత్ మాషూక్ఎరబ్బాని 470వ దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి నవీద్ బాబా కోరారు.

## ప్రమాదాల నివారణకు యువత ముందడుగు

**కోళ్ల సముద్రం వద్ద రహదారి ఇరువైపులా పిచ్చి చెట్ల తొలగింపు**

గీసుగొండ ప్రభాతవార్త.



కోళ్ల సముద్రం వద్ద రహదారిపై జరుగుతున్న ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో ఎలుకుర్తి, ఆరెపల్లె, హవేలీ గ్రామాల యువత ప్రశంసనీయ చర్య చేపట్టారు. వాట్సప్ వేదికగా సమన్వయం చేసుకుని, రహదారికి ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చి చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. ఇటీవల ఈ ప్రాంతంలో వరుస ప్రమాదాలు చోటుచేసుకోవడంతో, ప్రమాదాలకు కారణమవుతున్న చెట్లను గుర్తించిన యువత స్వచ్ఛందంగా రంగంలోకి దిగారు. చెట్ల తొలగింపుతో వాహనదారులకు దృష్టి స్పష్టంగా మారి, రహదారి భద్రత మెరుగుపడిందని స్థానికులు తెలిపారు. ఎలాంటి అధికారిక ఆదేశాలు లేకపోయినా ప్రజల భద్రతే లక్ష్యంగా యువత ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో యువత కీలక పాత్ర పోషిస్తున్నారనే విషయాన్ని ఈ చర్య మరోసారి చాటిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఆటో కార్మికులకు జీవన భృతి కల్పించాలి

**వరంగల్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**అధికారుల కు వినతిపత్రం అందజేసిన ఎఐసిటియు జిల్లా కమిటీ**

వరంగల్ సిటి జనవరి7 ప్రభాతవార్త



తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తాటికాయల రత్నం అధ్యక్షతన వరంగల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఏ ఐ సి టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి,జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు.రాష్ర్టంలో ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు పోషించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నేరవేర్చాలని అన్నారు.అటో కార్మికుల కు సంవత్సరానికి 12000 రూపాయలు జీవన భృతి గా,ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్ సౌకర్యములు,ప్రమాద బీమా సౌకర్యములు కల్పించాలని కోరారు. ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆటో కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిటి సుమన్ కు అందచేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులుఎండి.మహబూబ్ పాషా,ఏ ఐ సి టియు జిల్లా ఉపాధ్యక్షులు మాలోతు సాగర్,ఎస్ డి.బాబా,ఎండి ఇర్ఫాన్,ఏం డి హామీద్,ఎండి. రహమతుల్లా,జన్ను చిరంజీవి,ఎస్ కే.అజీమ్, ఎండి.అమిత్,ఎస్ డి అన్వర్,ఎండి.జాగిందర్, ఎండి మొగోల్బేగ్,ఎండి గౌస్, కే.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయండి

వరంగల్ సిటి జనవరి7 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు వరంగల్ పర్యటనను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ కార్యకర్తలను కోరారు. ఖిలావరంగల్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో నిర్వహించిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశానికి బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పర్యటనను విజయవంతం చేయడానికి కావలసిన కార్యక్రమాలు,జన సమీకరణ గురించి వివరించారు.

# ఏజెన్సీ ఏరియా ఎస్సీలు, బీసీలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**- ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు జోగారావు**



జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 7: షెడ్యూల్ ఏరియాలో నివసిస్తున్న బీసీ, ఎస్సీ వర్గాలకు త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్లను కల్పించాలని ఏజన్సీ ఏరియా ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మోదుగు జోగారావు, ప్రధాన కార్యదర్శి వేల్పుల నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. షెడ్యూల్ ఏరియాలో 2019లో జరిగిన మొదటి సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు చేయలేదని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా దళితులకు ప్రజా ప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం దక్కక తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన మండలాల్లో ఎస్సీలకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు జరిగాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గిరిజన ప్రాంతంలో జరిగిన లోకల్ బాడీ ఎన్నికలు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు స్థానాలకు 50 శాతం ఎస్టీలు, మిగిలిన 50 శాతం రిజర్వేషన్లను జనరల్ కేటగిరీకి కేటాయించి ఎస్సీ, బీసీలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానంలో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంగి సుందర్ రావు, ఉబ్బపల్లి సంజీవరావు, బీసీ సంఘాల నాయకులు వల్లోజి రమేష్, ముదిగొండ వెంకటప్పయ్య, కారుమంచి సాయిబు, పోతురాజు కృష్ణ పలువురు పాల్గొన్నారు.

# మోంట్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణకు ఆర్థిక సహాయం కోరుతూ...

**- ముఖ్యమంత్రిని కలిసిన వియం బంజర వాసి**

**బర్మావత్ మోతికుమార్**



పెనుబల్లి, జనవరి 07, ప్రభాతవార్త: సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సహకారాలతో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని అథ్లెట్ మోంటెనియర్ బర్మావత్ మోతికుమార్ ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మోంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించేందుకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని కోరుతూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోతికుమార్ తన జీవిత నేపథ్యాన్ని, కఠిన పరిస్థితుల్లో సాగుతున్న తన ప్రయాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన వియం బంజర వాసి. మోతికుమార్ తల్లిదండ్రులు పండ్ల విక్రయంతో జీవనం కొనసాగిస్తున్నారని, స్వంత నివాస గృహం కూడా లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ, అనేక అడ్డంకులను అధిగమిస్తూ పర్వతారోహణ రంగంలో ముందుకు సాగుతున్నట్లు సియం కి వివరించాడు. ఇప్పటికే ఆయన ఆఫ్రికా ఖండంలో అత్యున్నత శిఖరం మోంట్ కిలిమంజారో (5,895 మీటర్లు), యూరప్ ఖండంలో అత్యున్నత శిఖరం మోంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు)ను విజయవంతంగా అధిరోహించినట్లు తెలిపాడు. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మోంట్ ఎవరెస్ట్ (8,849 మీటర్లు)ను అధిరోహించడమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. ఈ ఘనత ద్వారా తెలంగాణ రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోని నిరుపేద యువతకు స్ఫూర్తిగా నిలవాలనే ఆశయంతో ఈ సాహస యాత్రను చేపడుతున్నట్లు మోతికుమార్ వెల్లడించారు. మోతికుమార్ విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి కూడా పాల్గొని మోతికుమార్ ఎవరెస్ట్ యాత్రకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోతికుమార్ ముఖ్యమంత్రి, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

**- పాల్గొన్న ప్రోగ్రామ్ అధికారి చిట్టిబాబు**



అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 07 : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పాములపల్లి గ్రామంలో జరుగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం నేడు 6వ రోజుకు చేరుకుందని, ఈ సందర్భంగా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి చిట్టిబాబు అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈనెల 8న గురువారం రోజు ఉదయం 10 గంటలకు ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు వేడుక ఉంటుందని ప్రజలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారుపల్లి రవి, గ్రామ సర్పంచ్ కె. సరిత, వైద్య బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్‌ను పాటిద్దాం, రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

**- ఆర్‌టిఏ అధికారులు ఎం.డి ఫరూక్, రాజశేఖర్ రెడ్డి**




అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 07: రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 సందర్భంగా రవాణా శాఖ అధికారులు ఎండి, ఫరూక్, రాజశేఖర్ రెడ్డి, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను, మండలంలోని ఎక్స్ లెంట్ స్కూల్ ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మనదేశంలో మోటార్ వాహనాలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంగా రహదారి ప్రమాదాలు రోజురోజుకి పెరుగుతున్నాయని ఈ ప్రమాదాలలో 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలలోపు ఉన్న పౌరులు ఎక్కువమంది ఉన్నారని, సంవత్సరం మొత్తం లో చనిపోతున్న వారిలో 40 శాతం మంది రోడ్డు ప్రమాదాల వల్లే చనిపోతున్నారని తెలియజేశారు. ఇలా చనిపోయిన వారి కుటుంబ సభ్యులు అనాథలవుతున్నారని, రోడ్డు ప్రమాద నివారణకు ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని తెలియజేస్తూ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ గురించి తెలియచేశారు. అతివేగం ప్రమాదకరమని, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, సెల్ ఫోన్ మాట్లాడుతూ మోటార్ వాహనాలు నడపరాదనీ, వాహనం నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, పక్కవారితో సంభాషించకూడదని, కదులుతున్న వాహనాన్ని ఎక్కవద్దని, సరైన కండిషన్ లేని వాహనాలు నడపవద్దన్నారు, జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు యోగితావేణి, ఎక్స్ లెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ లెనిన్ కుమార్ ఈ కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు రోడ్లపై ప్రయాణించేటప్పుడు రోడ్డుకి ఎడమవైపున నడవాలని, జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలనిరోడ్డుపై నడిచేటప్పుడు గుంపులుగా, సెల్ ఫోన్ మాట్లాడుతూ నడవద్దని, పిల్లలు స్కూల్ కి వచ్చేటప్పుడు సైకిళ్లను జాగ్రత్తగా నడపాలనిరోడ్ భద్రతా నియమాలు పాటించాలని, ఈ భద్రతా విధానాలు మీ కుటుంబాలకు, స్నేహితులకు, ప్రజలకు తెలియజేయాలని కోరారు.

# పి.నర్సాపురం సీతారామ ఆలయంలో ఘనంగా అయ్యప్ప ఇరుముడి

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 7:



మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో హరిహరసుడు అయ్యప్ప స్వామి మాలదారుల ఇరుముడి కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. అయ్యప్ప స్వామి ఇరుముడి పూజా మహోత్సవం సందర్భంగా మాలదారుల బంధువులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప స్వామి కీర్తనలతో భక్తిని చాటుకున్నారు. గురుస్వాములు నాగభూషణం స్వామి, అన్నవరపు జస్వంత్ స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న దశరథ స్వామి, సురేష్ స్వామి, నాగరాజు స్వాములు పలువురు 41 రోజుల దీక్ష అనంతరం ఇరుముడితో అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఇరుముడి పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ బాలరాజు**

అన్నపురెడ్డిపల్లి, జనవరి 07, ప్రభాతవార్త:



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ టి బాలరాజు కోరారు. గురుకులంలోని ఐదవ తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతున్న టీజీ సెట్ ప్రవేశం పరీక్షకు విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువీకరణ, సంబంధిత పత్రాలతో విద్యార్థులు వెబ్సైట్లో ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 22 న ప్రవేశ పరీక్ష ఉంటుందని. ఆన్లైన్ దరఖాస్తులకు ఆఖరి తేదీ జనవరి 21 అని తెలిపారు. విద్యార్థుల అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

# ఉపాధిలో సిద్ధమవుతున్న నర్సరీలు

కల్లూరు, జనవరి 07, ప్రభాతవార్త: ఉపాధి హామీ పథకం లో భాగంగా



కల్లూరు మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో ఒక్కో నర్సరీ రూ. 1.50 లక్షలు తో తయారు చేసే నర్సరీలను ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించారు. బత్తులపల్లి, ముచ్చవరం, చిన్న కోరుకొండి, లింగాల, ఎర్రబోయినపల్లి ,పెద్ద కోరుకొండి, చెన్నూరు, గోకారం ,తదితర గ్రామాలలో ఉపాధి హామీ పథకం లో భాగంగా 2026 సంవత్సరంలో పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కలు 7 రకాల మొక్కలను ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో నర్సరీలను తయారు చేస్తున్నట్లు ఎంపీడీవో మరియు ఈజీఎస్ ఎపిఓ హేమమాలిని లు తెలిపారు గ్రామీణ ప్రాంతంలో ఉండే ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు మండల ఉపాధి హామీ సాంకేతిక అధికారి పుల్లారావు ఆధ్వర్యంలో ఈ నర్సరీలు ను పర్యవేక్షి ంచి ఈ నెల చివరి కల్లా నర్సరీలను పలు రకాల మట్టి లతో బ్యాగులను నింపి తయారు చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణలు పాఠశాల ఆవరణలు లలో నర్సరీలను పెంచుతున్నట్లు వారి పేర్కొన్నారు .ఒక్కో నర్సరీలో పాతవి 1.90 లక్షలు మొక్కలు ,కొత్తవి ఒక్కో జిపి నర్సరీలో 30 వేల నుంచి 70,000 మొక్కల నుంచి పెంచడానికి ప్రణాళికలతో సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. నీటి వసతి ఉన్న ప్రాంతంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రణాళికలు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు.